





# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 13 | వెల : 4 | బుధవారం 25 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12





## 8న వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై తొలిసారి సమావేశం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 24:** 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్ తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాను తొలగించాలి

## ●ఖమ్మం నిరసన కార్యక్రమంలో భట్టి డిమాండ్

/ఖమ్మం,డిసెంబర్24: అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమిషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క



పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

## నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

**కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు**



/విశాఖపట్టణం,డిసెంబర్24:పశ్చిమ మధ్య, దానిని ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీరాల వెంబడి ఈ అల్పపీడనం కొనసాగుతోంది. రాగల 24 గంటలలో నైరుతి బంగాళాఖాతం, దానిని నానుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురవనున్నాయి. నేడు అల్లూరి అనకాపల్లి, కాకినాడ, పశ్చిమగోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు

వివరాలు 2లో

# కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి
- మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు
- గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్,డిసెంబర్24: కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్ లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు. హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

వివరాలు 2లో




2లో

## అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?

- రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్



5లో

## క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

- రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

- మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత
- విచారణ జనవరి 7కు వాయిదా



/హైదరాబాద్,డిసెంబర్24:బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ

వివరాలు 2లో

# ధరలపై ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర

## ●ఎక్స్ వేదికగా మండిపడ్డ రాహుల్



న్యూఢిల్లీ,డిసెంబర్24: ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్ర పోతోందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'కొన్ని రోజుల క్రితం స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లాను. అక్కడ సామాన్యులను కలిసి మాట్లాడాను. పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకు వారు రాజీ పడాల్సి వస్తుంది. గతంలో రూ.40 ఉండే కిలో వెల్లుల్లి ధర ప్రస్తుతం రూ.400 పలుకుతోంది. ఇలా ధరలు పెరిగిపోతుంటే.. ప్రజలు ఇంక పొదుపు ఏం చేయగలుగుతారు. ద్రవ్యోల్బణం పెరగడం తో సామాన్యుడి వంట గది బ్జడెట్ వారి చేయి దాటిపోతోంది. కేందప్రభుత్వం ధరలను నియం త్రించకుండా.. కుంభకర్ణుడిలా నిద్రపోతోంది' అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇటీవల గిరినగర్‌లోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ సామాన్యులతో ధరల పెరుగుదలపై చర్చించారు. అంతేకాకుండా దానివల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి వస్తుందని ఈసదర్భంగా కొందరు మహిళలు రాహుల్‌కు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

# పోలీసు విచారణకు హాజరైన అల్లుఅర్జున్



/హైదరాబాద్,డిసెంబర్24: సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ మంగళవారం చిక్కడపల్లి పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు పీఎస్‌కు చేరుకున్న బన్నిని తొక్కిసలాట ఘటన.. అనంతరం జరిగిన పరిణామాలపై పోలీసులు విచారిస్తున్నారు. గంటన్నర్నకుపైగా విచారణ కొనసాగుతోంది. అడ్వొకేట్ అశోక్ రెడ్డి, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily




## అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు

/హైదరాబాద్,డిసెంబర్24: రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎస్.హరీశ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 31వ తేదీతో అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగియనుంది. గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు జనవరి 1, 2025 నుంచి మార్చి 31, 2025 వరకు అక్రిడిటేషన్ కార్డుల గడువును పొడిగిస్తూ ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకుసంబంధితఅధికారులుసమాచారం అందజేశారు.

## జనవరిలో సిఎం దావోస్ పర్యటన

/హైదరాబాద్,డిసెంబర్24: తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జనవరిలో స్విట్జర్లాండ్ లో వెళ్లనున్నారు. 2025 జనవరి 20 నుంచి 24 వరకు స్విట్లర్జాండ్ లో పర్యటిస్తారు. దావోస్ లోని ఎకనామిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. సీఎం దావోస్ పర్యటనకోసం రూ.12కోట్ల 30లక్షల ను ప్రభుత్వం విడుదల చేసింది. తెలంగాణకి పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ లో పర్యటిస్తున్నారు .సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నతాధికారులు వెళ్లనున్నారు. సదస్సులో ప్రముఖ గ్లోబల్ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో రేవంత్ సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే అవకాశాలు, ప్రయోజనాల గురించి వారికి వివరించనున్నారు.

## నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

కురవనున్నాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. బుధవారం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని జగన్నాథ్ కుమార్ తెలిపారు. కోస్తా తీరం వెంబడి గంటకి 35 నుంచి 45 కిలోమీటర్లు, గరిష్టంగా 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. కోస్తా ఆంధ్ర తీరంలో ఉన్న అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నేడు, రేపు కోస్తా తీరంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరించింది. దాదాపు 5-6 రోజులుగా మత్స్యకారులు వేటకు వెళ్లడం లేదు. మరో 3-4 రోజులు కూడా పడవలు ఒడ్డుకే పరిమితం కనున్నాయి. ఇక భారీ వర్షాలు కురిసే జిల్లాలలో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి

**- రేవంత్ సర్కార్ తీరుపై అనుమానాలు**

**- కిమ్స్‌లో బాలుడు శ్రీతేజకు ఈటెల పరామర్శ**

హైదరాబాద్,డిసెంబర్24: కిమ్స్‌లో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ ఉదయం పరామర్శించారు. ఆయన తండ్రి భాస్కర్‌కు ధైర్యం చెప్పారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. తర్వాత మీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్... జరిగిన ఘటన దుర




దృష్టకరమన్నారు. సినిమా, రాజకీయ, క్రికెట్ ప్రముఖులు ఎక్కడకు వెళ్లినా మాస్ ఫాలోయింగ్ ఉంటుందని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే ప్రభుత్వం మాత్రం అల్లు అర్జున్ విషయంలో కక్ష కట్టిందా అన్నట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేసు నడుస్తున్న టైంలో కావాలని సెలబ్రెటీలను తీసుకొచ్చి స్టేషన్‌లో గంటలు గంటలు కూర్చోబెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. అల్లు అర్జున్ కేసును ఆసరాగా తీసుకొని మొత్తం సినిమా పరిశ్రమనే ప్రభుత్వం చేసిందా అన్నట్టు అనుమానం కలుగుతోందని ఆరోపించారు. జరిగిన ఘటన బాధాకరమన్న ఈటల రాజేందర్.... భాస్కర్ కుటుంబాన్ని ఆదుకోవడం, శ్రీతేజ్ వైద్య ఖర్చులు పూర్తిగా చెల్లించే బాధ్యతను అల్లు అర్జున్ తీసుకోవాలని సూచించారు. ఇకపై సెలబ్రెటీలు టూర్‌లు ఉండేటప్పుడు దానికి తగ్గట్టుగానే భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది.అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

## కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ లబ్ది దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామని.. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు పొంగులేటి తెలిపారు.

## పోలీసు విచారణకు హాజరైన అల్లుఅర్జున్

(మొదటి పేజీ తరువాయి)

అల్లు అర్జున్‌ను విచారించారు. విచారణ సందర్భంగా పుష్పరాజ్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. తొక్కిసలాటలో రేవతి చనిపోయిన విషయం థియేటర్‌లో ఉన్నప్పుడు మీకు తెలియదా..? మీడియా ముందు ఎవరూ చెప్పలేదని ఎందుకు చెప్పారు..? రోడ్ షోకు అనుమతి తీసుకున్నారా..? లేదా..? అనుమతి లేకుండా రోడ్ షో ఎలా నిర్వహించారు..? రోడ్ షోకు పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారు..? వంటి ప్రశ్నలు అడిగారు. విచారణలో అల్లు అర్జున్ వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డు చేశారు. మొత్తం విచారణను వీడియో రికార్డింగ్ చేశారు. అయితే, పోలీసుల ప్రశ్నలకు బన్ని చెప్పే సమాధానాలు కీలకంగా మారనున్నాయి. మరోవైపు విచారణ అనంతరం అల్లు అర్జున్‌ను సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలిసింది. అక్కడ సీన్‌రీకన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు థియేటర్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సవాలక్ష కొర్రీలు : మాజీ మంత్రి కేటీఆర్



/హైదరాబాద్,డిసెంబర్24: ధాన్యం కొనుగోళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ సవాలక్ష కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. విషయంలో కొన్నది కాకరకాయ.. కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని విమర్శించారు. రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లని చెప్పారు. క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డు వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## అమిత్ షాకు వ్యతిరేకంగా పిసిసి ర్యాలీ

**● ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు నిరసన**

**● అమిత్‌షాను తొలగించాలని పిసిసి డిమాండ్**



/హైదరాబాద్,డిసెంబర్24: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యనేతలు కొప్పుల రాజు, అనిల్‌కుమార్, వీహెచ్, రోహిన్‌రెడ్డితో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నేడు కాంగ్రెస్ నేతలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలు నిరసన చేపట్టారు. అలాగే భువనగిరిలో ఎంపి చమల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు నిరసన చేపట్టారు. ఖమ్మంలో భట్టి విక్రమార్కచ తుమ్మలలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు.


## అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?

**● రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్**



/హైదరాబాద్,డిసెంబర్24: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉడత బెదిరింపులకు సినిమా ఇండ్రస్టీనే కాదు.. ఏ ఇండ్రస్టీ కూడా భయపడదని బీజేపీ ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. నటుడు అల్లు అర్జున్ విషయంలో అత్యుత్సాహం తప్పితే ఏం లేదని చెప్పారు. అల్లు అర్జున్‌కు సంధ్య థియేటర్ దగ్గరకు అనుమతి లేనప్పుడు ప్రివెంటివ్ అరెస్ట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉందని... బాధితులకు ఏం అనుకుంటే అది చేయొచ్చని అన్నారు. కానీ అసలు సమస్యను పక్కన పెట్టి రాజకీయం మొదలు పెట్టారని మండిపడ్డారు. అసెంబ్లీలో చర్చించే అంశాలపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేకపోతే .. అసెంబ్లీలో చర్చించే అంశాల గురించి తాము చెబుతామని అన్నారు.రాజకీయ నాయకులు ఆందోళనకు పిలుపునిచ్చినప్పుడు ముందస్తు హౌస్ అరెస్ట్‌లు చేస్తారని.. మరి అల్లు అర్జున్ అంశంలో పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేయకుండా వదిలేశారని రఘు నందన్ రావు నిలదీశారు. అల్లు అర్జున్ సమస్య ప్రస్తుతం కోర్టులో ఉందని.. దీనిపై ఎవరు ఎలాంటి కామెంట్ చేయలేరని అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ సీపీ , పోలీస్ శాఖ అల్లు అర్జున్ హౌస్ అరెస్ట్ విషయంలో సమాధానం చెప్పాలని అన్నారు. సచివాలయానికి 100 అడుగుల దూరంలో ఉన్న అంబేద్కర్ జయంతి , వర్ధంతిలకు దండ వేసే తీరిక రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. దేశంలో అతి పెద్ద విగ్రహం ఉందని. ఈ విగ్రహం ఎవరైనా పెట్టొచ్చు కానీ దాని విషయంలో రేవంత్‌రెడ్డి తీరు సరిగా లేదని చెప్పారు. అంబేద్కర్ విషయంలో రేవంత్ అనుసరిస్తున్న తీరును కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయరని అన్నారు. వివేక్ , వీహెచ్ లాంటి నేతలు ఎందుకు ఈ విషయంపై మౌనంగా ఉంటున్నారని ఎంపీ రఘు నందన్ రావు ప్రశ్నించారు.

## శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం






/హైదరాబాద్,డిసెంబర్24: భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినీమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోడ్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి.

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

బుధవారం 25 డిసెంబర్ 2024



# భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కరే మాకు దేవుడు

**- అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం**
**- వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



**వర్ధన్నపేట,డిసెంబర్24(న్యూస్9 ):**-రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించేలా ఇటీవల పార్లమెంట్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టి,కేంద్ర కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య డిమాండ్ చేస్తూ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కరే మాకు దేవుడని,బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనమని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దళిత,గిరిజన,బీసీ,మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లే ఉన్నాయని మండిపడ్డారు.భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానమని,అమిత్ షా వ్యాఖ్యలతో దేశ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమే ఇదంతా జరుగుతుందన్నారు.మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోందని,రాజ్యాంగ నిర్మాతను ప్రతిసారి హేళన చేస్తోందని ఆరోపించారు.మన రాజ్యాంగం మీద,మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయిందన్నారు.అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు.మంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# మాజీ సర్పంచ్ అంగోతు రవి కుటుంబానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ

**– డీసీ తండాకు చెందిన పలు మృతుల కుటుంబాలకు పరామర్శ**



**వర్ధన్నపేట,డిసెంబర్24( న్యూస్ 9):**-డీసీ తండా మాజీ సర్పంచ్ అంగోతు రవి కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీతండాకు చెందిన మాజీ సర్పంచ్ అంగోతు రవి అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందారు. మంగళవారం ఎమ్మెల్యే నాగరాజు మృతుడి స్వగృహానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా డీసీ తండాకు చెందిన భూక్యా రాజు ఇటీవలే ఆత్మహత్య చేసుకొని మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం అంగోతు బీకి,భూక్యా గణేష్ లు ఇటీవల మరణించగా బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే నాగరాజు పరామర్శించి మనోదైర్యం కల్పించారు.ఎమ్మెల్యే తోపాటు మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, తుమ్మల రవిందర్,మార్కెట్ డైరెక్టర్ కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్,నాయకులు మహ్మద్ అఫ్సర్,మన్నె బాబురావు,పులి శ్రీనివాస్,సిలివేరు శ్రీధర్ యాదవ్, దుబ్బాక శివ,ఖీమా నాయక్,కొండేటి సుధాకర్, కొండేటి బాలకృష్ణ,బెజ్జం పాపారావు, విలాసారాపు వెంకట్,మహిళా నాయకురాలు పాక సుజాత,మహ్మద్ అన్వర్,చీటూరి రాజు,తూల్ల రవి, సూరారపు నిరంజన్,చిలుముల్ల భాస్కర్,స్థానిక నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**-ఇల్లందలో అంతర్గత రహదారుల నిర్మాణ పనులు ప్రారంభం**



**వర్ధన్నపేట,డిసెంబర్24(న్యూస్ 9):**-నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కృషి చేస్తున్నారని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో ఎస్.డి.ఎఫ్ నిధులతో చేపట్టిన అంతర్గత రహదారి నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి వర్ధన్నపేట తహసీల్దార్ ఇల్లంద గ్రామ ప్రత్యేకాధికారి విజయ్ సాగర్,ఎంపీడీఓ వెంకటరమణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ లతో కలిసి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు లక్షల పైగా ఎస్.డి.ఎఫ్ నిధుల ద్వారా అంతర్గత రహదారి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకొని నియోజకవర్గంలోని ప్రతి మారుమూల పల్లెను సైతం అభివృద్ధి చేసే విధంగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోషాల వెంకన్న గౌడ్,మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు అక్బర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,ఇల్లంద,కొత్తపల్లి, ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,తాళ్లపెల్లి యాదగిరి, మహేందర్,రాజరాజేశ్వర దేవాలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు,సీనియర్ నాయకుకు గుంటి కుమారస్వామి,సాయిలు,తాటికాయల రాములు, ఎద్దు రాజేంద్రప్రసాద్,సుంకరి లక్ష్మీనారాయణ, బ్రహ్మచారి,బొమ్మెర స్వామి,జనార్దన్,బండ కుమార స్వామి,సీసీ గోలి కొమురయ్య,మండల అధ్యక్షురాలు ఎడ్ల అరుణ,పద్మ,ఆకుల స్రవంతి,కత్తి స్రవంతి,స్వప్న,రమ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మానవాళి క్రీస్తు ప్రేమను అనుసరించాలి

**-పాస్టర్ రెవ, ఉమ్మడి ఆంధ్రయ్య**



**వర్ధన్నపేట,డిసెంబర్24( న్యూస్ 9 ):**-సర్వ మానవాళి క్రీస్తు ప్రేమను అనుసరించి ఇతరుల పట్ల ప్రేమగా నడుచుకోవాలని వర్ధన్నపేట ఎన్ ఐ సి జి ఓ పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ సూచించారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎన్ఐసీజీవో చర్చిలో గాయల సజిత జ్ఞాపకార్థం వృద్ధులకు వితంతువులకు పాస్టర్ సునీత ఆంధ్రయ్య,సంఘ పెద్దలు,గాయల గ్రేసి,చెల్సీ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దేవుడు చూపించిన ప్రేమ సమాధానం మార్గమును అనుసరించి తోటి వారికి సహాయం చేయాలని అన్నారు.నీకు వలె నీ పొరుగు వారినీ ప్రేమించాలని తెలిపారు.ప్రతి ఒక్కరు బీదలకు,వృద్ధులకు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సిలువేరు ఆనంద్,కొండేటి వెంకన్న,కొండేటి కుమారస్వామి, గాయల సుమన్,మారముల్ల యాకోబు,కొండేటి మధు,తుమ్మల కుమారస్వామి,మోతిలాల్,సాంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అనుగ్రహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణి

**– పాస్టర్ వల్లూరి ప్రభాకర్**




**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -24( న్యూస్ 9):**
పెద్దపల్లి జిల్లా, మంథని మండలంలోని పాస్టర్లకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో అనుగ్రహ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాస్టర్లకు నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ వల్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ..... యేసుక్రీస్తు ప్రేమను చూపుతూ ఇతరులకు సహాయం చేసేవారీగా ఉండాలన్నారు. యేసుక్రీస్తు బోధనలు అందరూ ఆచరించదగినవని, పాస్టర్లు సమాజంలో శాంతి స్థాపనకు ప్రార్థనలు చేయాలనీ కోరారు. కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించినడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దగినవన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, సీయోను ప్రార్థన మందిరం స్థానిక పాస్టర్ దూడ మహేష్, పాస్టర్లు బిజీమెన్, సత్కీర్తి, మార్క్, సమూయేలు, అజ్మీరా దయరాజు, రాజేష్, సంఘ పెద్దలు ఎం కే జోసెఫ్, మంథని ప్రసాద్,చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందె రమేష్, ఈర్ల సదానందం, రామగిరి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

**– మంథని ఎంపీడీవోకు సమ్మె నోటీస్ అందజేత..**
**సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్**



**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -24( న్యూస్ 9):** మంథని మండలం సీఐటీయూ ఆధ్వర్యంలో మంథని ఎంపీడీవోకు మంగళవారం సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ.... గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని అందరిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 నీ సవరించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని, ఇతర సమస్యల పరిష్కారం కొరకు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు టోకెన్ సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. మంథని మండలం గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ సమ్మెలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మంథని లింగయ్య, ఇరువురాల ప్రసాద్, బొద్దుల కొమురయ్య పాల్గొన్నారు.

# యేసు అనుగ్రహం అందరిపై ఉండాలి

**– ఎం సి పి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**





**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -24(న్యూస్ 9):** మంథని నియోజకవర్గం కాటారం పట్టణ కేంద్రంలోని బి ఎల్ ఎం గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మానవ వాళికి ప్రేమ, శాంతి మార్గం చూపిన మహనీయుడు ఏసుక్రీస్తు అని, అతడి అనుగ్రహం అందరి పై ఉండాలని ఈ సందర్భంగా తెలిపారు.కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు, సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైస్తవ సోదరులు మంత్రి శ్రీధర్ బాబు ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎంసిపిఎఫ్ అధ్యక్షులు డేవిడ్, ఉపాధ్యక్షులు దైవ కృపాకర్, కార్యదర్శి అశోక్, సహాయ కార్యదర్శి జోషి, కోశాధికారి జయరాజ్, సభ్యులు సుదర్శన్, జోసెఫ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


# 69 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**-ముగ్గురు నేరస్తులతో పాటు 5 మంది కూలీల అరెస్ట్**
**-జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు**



**తిరుపతి,డిసెంబర్ 24 (న్యూస్9 ప్రతినిధి)** తిరుపతి జిల్లా నాగలాపురం మండలం రేపాల తిప్ప సమీపంలోని అటవీ ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు జరిపి 20 లక్షలు విలువచేసే 69 ఎర్రచందనం దుంగలను, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని, ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే ముగ్గురు నేరస్తులతో పాటు,ఐదు మంది కూలీలను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్చార్జ్ ఎస్పి మరియు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తెలిపారు.రెడ్ శాండర్ టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి. శ్రీనివాస్ పర్యవేక్షణలో టాస్కోర్స్ సిబ్బందికి వచ్చిన సమాచారం మేరకు సోమవారం రాత్రి తిరుపతి జిల్లా నాగలాపురం మండలం రేపాల తిప్ప సమీపంలోని అటవీ ప్రాంతంలో ఆకస్మిక దాడులు జరిపి అక్రమ రవాణా చేయడానికి ఎర్రచందనం దుంగలు సిద్ధం చేస్తున్న కె.వి పురానికి చెందిన సురేంద్ర,నాగలాపురానికి చెందిన ముని వేలు, తమిళనాడు సేలం జిల్లాకు చెందిన మేస్త్రి సెల్వరాజ్ దొరై స్వామి లతోపాటు ఐదు మంది తమిళ కూలీలను అరెస్టు చేయడం జరిగిందని అన్నారు.ఇందులో సూత్రధారులైన ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరచిన తిరుపతి టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్,డి.ఎస్.పి ఎండి.షరీఫ్,ఆర్ఎస్ఐ చిరంజీవి, ఇన్స్పెక్టర్ ఎం. సురేష్ కుమార్, ఆర్ఎస్ఐ నరేష్ అలాగే ఇతర సిబ్బందిని ఇంచార్జ్ టాస్కోర్స్ ఎస్పి సుబ్బరాయుడు అభినందించారు.

# శ్యామ్ బెనగల్ మృతికి ప్రజానాట్యమండలి సంతాపం



**తిరుపతి,డిసెంబర్ 24(న్యూస్9 ప్రతినిధి)**
దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత,ప్రముఖ సినీ దర్శకుడు శ్యాం బెనగల్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సీనియర్ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు,రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.చంద్ర నాయక్,చిన్నం పెంచలయ్యలు మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో సంతాపాన్ని ప్రకటించారు అభ్యుదయ భావజాలం కలిగిన శ్యాం బెనగల్ మృతి చెందటం కళారంగానికి తీరని లోటని,ఎన్నో సామాజిక ప్రయోజనంతో కూడుకున్న చిత్రాలకు ఆయన పని చేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు ప్రజానాట్యమండలి కార్యకలాపాల పట్ల సానుకూల దృక్పథంతో వారు ఉండేవారని తెలిపారు.తన ప్రతిభ ప్రతీకగా పద్మశ్రీ పద్మభూషణ్, అవార్డులతో పాటు ఏడుసార్లు జాతీయ అవార్డులు కూడా అందుకున్నారు.ఈ లెజెండరీ డైరెక్టర్ 2003లో ఇందిరా గాంధీ జాతీయ సమైక్యతా పురస్కారం 2013లో ప్రఖ్యాత అక్కినేని నాగేశ్వరరావు అవార్డు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఇలా ఎన్నో ప్రతిష్టాత్మక పురస్కారాలు కీర్తి కిరీటంలో నిలిచాయని అన్నారు.ఆయన మృతికి సంతాపం,వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

# ఎండోమెంట్ భూములను ఆక్రమించిన వారిపై విచారణ జరిపిస్తాం!

**-హథీరాంజీ మఠం భూములపై సీఎంకు నివేదిక అందజేస్తాం**
**-టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్**

**తిరుపతి,డిసెంబర్ 24 (న్యూస్9 ప్రతినిధి)** గత ఐదేళ్ల వైసిపి పాలనలో దేవాదాయ శాఖకు సంబంధించిన భూములు,శ్రీ స్వామి హథీరాంజీ మఠంకు చెందిన కోట్ల రూపాయలు విలువైన భూములను దోచుకున్నారని, దోచుకున్న భూముల వివరాలను సేకరించి చర్యలు తీసుకొని, ముఖ్యమంత్రికి నివేదికను పంపిస్తామని టిడిపి సీనియర్ నేత, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.హథీరాంజీ మఠంకు చెందిన భూములను ఆక్రమించి ఆ భూములపై కోర్టులలో స్టే ఆర్డర్లు తీసుకువచ్చి ఇస్తానుసారంగా భవంతులు కట్టారని, దీనిపై అధికారులు కోర్టులో కౌంటర్ ఫైల్ దాఖలు చేసి కేసు పురోగతిని పర్యవేక్షించి, ఆ భూములను స్వాధీనం చేసుకుంటున్నారా లేదా అనే అనుమానాలు ఉన్నాయని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న ఏ అధికారులు మార్పు రాలేదని,దీనిపై కూడా సమీక్షించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హథీరాంజీ మఠంకు చెందిన భూములు తిరుపతి నియోజకవర్గంలో పాటుగా చంద్రగిరి నియోజకవర్గంలో వేల ఎకరాలు ఉన్నాయన్నారు.గత ఐదేళ్ల పాలనలో వైసిపి మంత్రులు,ఎమ్మెల్యేలు సైతం అడ్డగోలుగా దోచుకోవడం చేశారన్నారు.తిరుపతి రూరల్ పరిధిలో ఎక్కువ సంఖ్యలో హథీరాంజీ మఠం భూములు అన్యాక్రాంతం అయ్యాయని,మఠం ద్వారా భూములను లీజుకు పొంది,సాగు చేసుకుంటున్న వారిపై కూడా దొంగ డాక్యుమెంట్లను సృష్టించి బెదిరించి ఆ భూములను లాక్కోన్నారని పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు వచ్చాయన్నారు.ఈ అర్జీలను అనుసరించి విచారణకు ప్రభుత్వం ఆదేశించేలాగా సమీక్ష సమావేశాలను చేపట్టామన్నారు.ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మఠం భూమి కోట్ల రూపాయల విలువ చేసేదని,దానిపై కోర్టులో స్టేలు తీసుకువచ్చి విలాసవంతమైన భవనాలు కడుతున్నా.. మఠం అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్యాక్రాంతమైన దేవాదాయ శాఖకు చెందిన భూములను, హథీరాంజీ మఠం భూములను పరిరక్షించడానికి కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.త్వరలోనే బీసీలకు నామినేటెడ్ పదవులు ప్రభుత్వం ప్రకటిస్తుందని,ప్రభుత్వ స్థలాల్లో పేదలు, మధ్యతరగతి ప్రజలు నిర్మించుకున్న ఇళ్లను రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అలానే 22ఏ జాబితాలో ఉన్న భూములను కూడా పరిశీలించి,వాటిని కూడా పరిష్కరించడానికి ప్రభుత్వం సమాయత్తం అవుతోందన్నారు. బీసీలకు రక్షణగా అట్రాసిటీ యాక్టు తుది మెరుపులు దిద్దుకుంటోందని, త్వరలో ఈ యాక్టు అమలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందన్నారు.35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్ సి.మునికృష్ణ మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించిన మాస్టర్ ప్లాన్ రోడ్ల పరిసరాల్లో భారీగా భూకబ్జాలు జరిగాయని, వాటన్నింటిపై కూడా పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫాస్ట్ ఎక్స్చ్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్,కరాటే చంద్ర, టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యాలయ కార్యదర్శి మనోహర్ ఆచారి,సుబ్బు యాదవ్, రాజయ్య,రవిశంకర్ యాదవ్,గంధం బాబు పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లుపై వచ్చే నెల 8న జేపీసీ మీటింగ్




**హైదరాబాద్ :**'వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్‌తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియ జేయనుంది.జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని పేర్కొన్నారు.

## ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి





**అమరావతి :** ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. విద్యుత్ స్తంభాన్ని కారు ఢీ కొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. విశాఖ జిల్లా కంచిలి మండలం జక్కర వద్ద జాతీయ రహదారిపై మంగళవారం అతివేగంగా వచ్చిన కారు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులంతా విశాఖకు చెందిన ఒకే కుటుంబంగా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు.

## రెండు కుటుంబాల మధ్య చిచ్చు పెట్టిన కుర్‌కురే.. 10 మందికి గాయాలు.. అరెస్ట్ భయంతో పరార్



**హైదరాబాద్ :**రూ.5 రూపాయల కుర్‌కురే కోసం రెండు కుటుంబాల మధ్య పెద్ద గొడవే జరిగింది ఈ ఘర్షణలో పదుల సంఖ్యలో గాయపడగా.. అరెస్ట్ భయంతో కొందరు గ్రామం నుంచి పరారయ్యారు. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. దావ ణగెరె జిల్లాలోని చన్నగిరి తాలూకా హొన్నెబాగి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం మొదలైన ఈ గొడవ రెండు రోజుల వరకూ కొనసాగింది. గ్రామానికి చెందిన అతీఫ్ ఉల్లా కుటుంబం స్థానికంగా కిరాణ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తుంటుంది. వారి దుకాణానికి దగ్గర్లోనే రోడ్డు పక్కన సద్దాం కుటుంబం హోటల్ నడుపుతుంటారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో సద్దాం కుటుంబానికి చెందిన చిన్న పిల్లలు.. అతీఫ్ దుకాణంలో కుర్‌కురే ప్యాకెట్ కొనుగోలు చేశారు. అయితే, గడువు దాటిన కుర్‌కురే అమ్మారంటూ సద్దాం కుటుంబం అతీఫ్ కుటుంబంతో గొడవకు దిగింది. ఇది కాస్తా ఘర్షణకు దారి తీసింది.ఇరు వర్గాలు కొట్టుకునే వరకూ వెళ్లారు. రెండు వాహనాల్లో వచ్చిన సుమారు 30 మంది దుకాణంలోకి ప్రవేశించి ధ్వంసం చేశారు. ఈ ఘటనతో ఆ గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ గొడవలో సుమారు 10 మంది గాయపడ్డారు. వారంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరోవైపు చన్నగిరి పోలీస్ స్టేషన్‌లో ఇరు కుటుంబాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. దీంతో అరెస్ట్ భయంతో సుమారు 25 మంది వరకూ గ్రామం విడిచి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## రామేశ్వరం తీరంలో కలకలం.. దుస్తులు మార్చుకునే గదిలో రహస్య కెమెరా గుర్తించిన మహిళ..!



**హైదరాబాద్ :**తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం రామేశ్వరం ఆలయం వద్ద షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఆలయ సందర్శనకు వెళ్లిన ఓ భక్తురాలికి చేదు అనుభవం ఎదురైంది. సముద్రతీరంలో దుస్తులు మార్చుకునే గదిలో రహస్య కెమెరా లభ్యమైంది. ఇది చూసిన సదరు భక్తురాలు ఒక్కసారిగా షాక్‌కు గురైంది. పుదుకోట్టైకి చెందిన మహిళ కుటుంబ సభ్యులతో కలిసి రామేశ్వరం ఆలయ సందర్శనకు వెళ్లింది. ఆలయ ఆచారాల్లో భాగంగా అగ్నితీర్థం వద్ద సముద్రస్నానం ఆచరించింది. అనంతరం దుస్తులు మార్చుకునేందుకు తీరం వద్ద ఓ ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన గదిలోకి వెళ్లింది. అక్కడ రహస్యంగా ఉంచిన కెమెరాలను గుర్తించింది. ఈ విషయాన్ని వెంటనే కుటుంబ సభ్యులకు, ఆలయ అధికారుల దృష్టికిక తీసుకెళ్లింది.

మహిళ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న పోలీసులు, ఆలయ అధికారులు గదిలో రహస్యంగా అమర్చిన కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. బూత్ నిర్వాహకులు రాజేష్‌ను అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ తర్వాత సమీపంలో టీస్టాల్ నడుపుతున్న మీరా మొయిదీన్ అనే వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. అతడు రాజేష్‌కు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

## గే జంటకు వందేళ్ల జైలుశిక్ష.. వాళ్లేం చేసారో తెలిస్తే షాకే !

**న్యూయార్క్:** స్వలింగ సంపర్కుల జంటకు అమెరికా కోర్టు వందేళ్ల జైలుశిక్ష వేసింది. పేరోల్ కూడా తీసుకునే ఛాన్స్ ఇవ్వలేదు. దత్తత తీసుకున్న కుమారులను .. లైంగికంగా వేధించిన కేసులో గే జంటకు వాల్టన్ కౌంటీ జిల్లా అటార్నీ ఈ శిక్షను విధించారు. 34 ఏళ్ల విలియమ్, 36 ఏళ్ల జాచరి జులాక్ అనే ఇద్దరికీ ఈ శిక్ష పడింది. ఈ ఇద్దరూ 12, 10 ఏళ్లు ఉన్న ఇద్దరు సోదరుల్ని దత్తత తీసుకున్నారు. అట్లాంటా శివారుల్లో ఉండే ఆ గే జంట.. హ్యాపీ ఫ్యామిలీ పేరుతో పిల్లల్ని పెంచేందుకు అంగీకరించారు. కానీ ఆ పిల్లలకు నరకం చూపించినట్లు జిల్లా అటార్నీ రాండీ మెక్‌గిన్లే తెలిపారు. దత్తత పిల్లల్ని రేప్ చేసినట్లు అటార్నీ తన తీర్పులో వెల్లడించారు.జాచరి బ్యాంకింగ్ సెక్టార్‌లో పనిచేస్తున్నాడు. ఇక విలియమ్ ఓ ప్రభుత్వ ఉద్యోగి.




వాళ్ల జీవితాల్లో బాగానే సెటిల్ అయ్యారు. కానీ రెగ్యులర్‌గా దత్తత పిల్లలను శృంగారంలోకి దింపేవారట. ఇంకా వారితో జరిగే సెక్స్‌ను వీడియోలు తీసేవారు. ఆ తీసిన చిత్రాలను తమ స్నేహితులతో ఆ జంట షేర్ చేసుకునేదని కోర్టులో తేలింది. పోలీసులకు దొరికిన సాక్ష్యాల ఆధారంగా దీన్ని కన్ఫర్మ్ చేశారు. విలియమ్, జాచరిలను 2022లో అరెస్టు చేశారు.పిల్లల్ని లైంగికంగా వేధిస్తున్న ఫోటోలను ఆ జంట ఓ స్నేహితుడికి స్నాప్‌చాట్ చేసినట్లు తెలిసింది. పెడోఫైల్ సెక్స్ రింగులో ఆ పిల్లల్ని దించినట్లు గుర్తించారు. సోషల్ మీడియాలో ఆ పిల్లల గురించి తప్పుగా ప్రచారం చేశారు. చైల్డ్ పోర్న్‌ను డౌన్‌లోడ్ చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసిన తర్వాత .. ఆ గేంట అఘాయిత్యాలకు బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. తమ దత్తత పిల్లలతో పోర్న్ వీడియోలు చేసేవారని ఆ గే జంటపై ఫిర్యాదు నమోదు అయ్యింది.

## విజయవంతంగా వందే భారత్ స్లీపర్ ట్రయల్ రన్

**గ్వాలియర్:** ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ ట్రెయిన్‌ను విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్‌లోని కజురహో-ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చైన్నై ఐసీఎఫ్ నుంచి కజురహో చేరిన వందేభారత్ స్లీపర్ రైలు.. శనివారం అక్కడి నుంచి మహోబాకు చేరుకున్నది. మరుసటి రోజు కజురహో నుంచి తిరిగి మహోబాకు వచ్చింది.

ఎస్ఆర్‌డీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ ట్రయల్ రన్‌లో రైల్వే టెక్నికల్ టీమ్‌తోపాటు, ఐసీఎఫ్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా కజురహోకు వెళ్తున్న సమయంలో గంటకు 115 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లిన రైలు.. తిరుగు ప్రయాణంలో 130 కి.మీ. వేగంతో నడిచింది. ఈ సందర్భంగా అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించారు. అయితే వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది. దీనికోసం పది రైళ్లను సిద్ధం చేస్తున్నది.వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన



హోటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి.గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.

ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు..ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. అయితే, వందే భారత్ తొలి రైలు ట్రయల్ రన్ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో జరుగనున్నది తెలుస్తున్నది. రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ పర్యవేక్షణలో ట్రయల్ జరుగనున్నది. రైలు స్థిరత్వం, వైబ్రేషన్, డైనమిక్ పనితీరును ట్రయల్స్‌లో అంచనా వేయనున్నారు.

## రోజూ ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేస్తే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!

**హైదరాబాద్ :** మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ పౌష్టికాహారాన్ని తీసుకోవడంతోపాటు వ్యాయామం చేయాలన్న సంగతి తెలిసిందే. అయితే చాలా మంది ఉదయం నిద్ర లేచేందుకు బద్దకం వహిస్తుంటారు. దీంతో సాయంత్రం సమయంలో వ్యాయామం చేస్తుంటారు. కానీ వ్యాయామం ఉదయం చేస్తేనే ఎక్కువ ఫలితం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఉదయం ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం వల్ల శరీరం ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేస్తుందని వారు అంటున్నారు. ఇక ఉదయం పరగడుపునే రన్నింగ్ చేయడం వల్ల అద్భుతమైన లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. పరగడుపునే రన్నింగ్ చేస్తే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని, అలాగే అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చని వారు చెబుతున్నారు.కొవ్వు వేగంగా కరుగుతుంది..రోజూ ఉదయం ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని కొవ్వు మరింత వేగంగా కరుగుతుంది. కండరాలు, ఇతర ప్రదేశాలలో ఉండే గ్లూకోజ్ నిల్వలు త్వరగా ఖర్చవుతాయి. దీంతో శరీరం శక్తి కోసం కొవ్వు మీద ఆధారపడుతుంది. కనుక ఉదయం కాస్త సేపు రన్నింగ్ చేసినా చాలు ఎక్కువ మొత్తంలో కొవ్వు కరిగిపోతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. త్వరగా బరువు తగ్గాలని చూస్తున్నవారు ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేస్తే ఫలితం



ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే ఈ విధంగా చేయడం వల్ల ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. దీని వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత సులభంగా గ్రహిస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు రోజూ రన్నింగ్ చేస్తే డయాబెటిస్‌ను వెనక్కి మళ్లించే చాన్స్ ఉంటుందని అంటున్నారు.కండరాల దృఢత్వం..ఇక ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల కండరాలు సైతం దృఢంగా మారుతాయి. దీంతో కండరాలు మరింత శక్తిని వినియోగించుకుంటాయి. దీని వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్దకం తగ్గుతుంది. నీరసం, అలసట ఉండవు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా యాక్టివ్ గా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసట అనిపించదు. కొందరికి శరీరంలో ఎంత ప్రయత్నించినా కరగని మొండి కొవ్వు ఉంటుంది. అది సైతం ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల కరిగిపోతుంది. దీంతో త్వరగా బరువు తగ్గవచ్చు.మానసిక ఆరోగ్యానికి..ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. చక్కగా నిద్ర పడుతుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. హార్మోన్ల అసమతుల్యత ఉన్నవారు రోజూ ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేస్తే ఎంతో మేలు జరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీంతో హార్మోన్లు సరిగ్గా పనిచేస్తాయి. ఇది స్త్రీ, పురుషుల్లో సంతానం కలిగే అవకాశాలను పెంచుతుంది. సంతానం కోసం చూస్తున్న దంపతులు ఉదయం రన్నింగ్ చేస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయని సైంటిస్టులు సైతం చెబుతున్నారు. ఇలా రోజూ ఉదయం ఖాళీ కడుపుతో రన్నింగ్ చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## రోజూ ఉదయాన్నే టమాటా సూప్‌ను తాగితే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?



**హైదరాబాద్ :** చలికాలం చాలా మంది సహజంగానే తమ శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అందులో భాగంగానే వేసుకునే దుస్తులతోపాటు తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేస్తుంటారు. ఇక ఆహారాల విషయానికి వస్తే వారు సూప్‌లను బాగా తాగుతుంటారు. సూప్‌లను చలికాలంలో తాగడం వల్ల శరీరం వెచ్చగా ఉంటుంది. దీంతోపాటు శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే చలికాలంలోనే కాకుండా ఇతర ఏ సీజన్‌లో అయినా సరే టమాటా సూప్‌ను తాగితే మనకు అనేక లాభాలు కలుగుతాయి. ముఖ్యంగా టమాటా సూప్‌ను రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌కు ముందు తీసుకుంటే మంచిది. దీంతో అనేక పోషకాలను పొందవచ్చని, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. టమాటా సూప్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వారు అంటున్నారు.ఇమ్యూనిటీ పవర్..టమాటా సూప్‌లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఒక టమాటా ద్వారా మనకు సుమారుగా 7 గ్రాముల మేర కార్బొహైడ్రేట్లు, 2 గ్రాముల ఫైబర్, 1.6 గ్రాముల ప్రోటీన్లు లభిస్తాయి. అలాగే టమాటాల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. దీంతోపాటు విటమిన్లు సి, కె, ఇ కూడా టమాటాల్లో సమృద్ధిగానే ఉంటాయి. అలాగే క్యాల్షియం, సెలీనియం, పొటాషియం అధిక మొత్తాల్లో ఉంటాయి. ఇవన్నీ మనకు పోషణను, శక్తిని అందిస్తాయి. మనకు రోగాలు రాకుండా చూస్తాయి. టమాటాలను ఉడకబెట్టడం వల్ల వాటిల్లో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ శాతం పెరుగుతుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి.గుండె ఆరోగ్యానికి..టమాటాల్లో ఉండే లైకోపీన్, పొటాషియం గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. టమాటా సూప్ తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. టమాటాల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కంటి సంబంధించిన సమస్యలను తగ్గిస్తుంది. టమాటా సూప్‌ను తాగుతుంటే చర్మం సైతం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మంపై ఉండే మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి. చర్మం కాంతివంతంగా మారి, మృదువుగా ఉంటుంది. చలికాలంలో టమాటా సూప్‌ను తాగితే చర్మం పగలకుండా చూసుకోవచ్చు. చర్మం తేమగా ఉంటుంది.ఎముకల ఆరోగ్యానికి..టమాటాల్లో ఉండే లైకోపీన్ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్ ను నిర్మూలిస్తుంది. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. అలాగే ఎముకల్లో సాంద్రత పెరుగుతుంది. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆర్థరైటిస్, ఆస్టియో పోరోసిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. టమాటాల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. టమాటా సూప్ ను రోజూ ఉదయం తాగుతుంటే మలబద్దకం సమస్య ఉండదు. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఈ సీజన్‌లో టమాటా పొందవచ్చు.

## దేశీయ స్టాక్ మార్కెట్‌లో భారీగా పెరిగిన ఇన్వెస్టర్లు.. 39 రెట్లు డీమ్యాట్ అకౌంట్లు పెరిగాయన్న ఎస్‌బీఐ రిపోర్ట్..!

**హైదరాబాద్ :**దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్ల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. దాంతో డీమ్యాట్ అకౌంట్ల సంఖ్య గణనీయంగా పెరగడాన్ని బట్టి తెలుస్తున్నది. గత పదేళ్లలో కొత్త డీమ్యాట్ అకౌంట్ల సంఖ్య 39 రెట్లు పెరిగిందని ఎస్‌బీఐ నివేదిక పేర్కొంది. 2014లో దేశంలో 10లక్షల డీమ్యాట్ అకౌంట్లు తెరువగా.. 2024 అక్టోబర్ నాటికి రికార్డు స్థాయిలో 3.91కోట్లకు చేరింది. ఈ ఏడాది కొత్త డీమ్యాట్ ఖాతాల సంఖ్య నాలుగు కోట్లు దాటుతుందని అంచనా. 2021 క్యాలెండర్ ఇయర్ నుంచి ఏటా దాదాపు మూడుకోట్లకుపైగానే డీమ్యాట్ ఖాతాలు ఓపెన్ అవుతున్నాయని.. అంటే ఏటా పెద్ద సంఖ్యలో ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్‌లోకి చేరుతున్నట్లుగా నివేదిక పేర్కొంది. 2013-14లో 2.20 కోట్లుగా ఉన్న డీమ్యాట్ ఖాతాల సంఖ్య 2023-24 ఆర్థిక సంవత్సరం నాటికి 15 కోట్లు దాటుతుందని నివేదిక తెలిపింది. ఇందులో ఎన్ఎస్ఈ ఇన్వెస్టర్ల సంఖ్య 9.2 కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు డీమ్యాట్




ఖాతాల సంఖ్య 17.76 కోట్లకు పెరిగింది.ఆరు రెట్లు పెరిగిన ఎన్ఎస్ఈ మార్కెట్ క్యాపిటల్..మార్కెట్‌లో ఇన్వెస్టర్ల సంఖ్య పెరగడంతో 2013-14 ఆర్థిక సంవత్సరం నుంచి నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మార్కెట్ క్యాపిటల్ ఆరు రెట్లు పెరిగింది. 2013-24లో ఎన్ఎస్ఈ మార్కెట్ క్యాపిటల్ రూ.73,000 కోట్లు కాగా.. 2024-25 నాటికి అది రూ.441 లక్షల కోట్లకు పెరిగింది. ఎన్ఎస్ఈలో ఒక్కో ఇన్వెస్టర్ సగటు పెట్టుబడి ఒకటిన్నర రెట్లు పెరిగింది. 2013-14లో ప్రతి పెట్టుబడిదారుడు సగటున రూ.19,460 పెట్టుబడి పెట్టగా.. ఇప్పుడు అది 2024-25లో రూ.30,742కి ఎగిసింది. 2013-14 నుంచి 2024-25 అక్టోబర్ వరకు రైట్స్ ఇష్యూ, ఐపీఓ, ఇతర అంశాల ద్వారా 10 రెట్లు అధికంగా నిధులు సమీకరించారు. 2014లో ఇది రూ.12,008 కోట్లు కాగా, ఈ ఏడాది అక్టోబర్ నాటికి రూ.1.21 లక్షల కోట్లకు పెరిగింది. 2013-14లో మొత్తం 56 ఇష్యూలు జారీ చేయగా, ఇప్పుడు వాటి సంఖ్య 302కి పెరిగింది. వెస్టర్న్ స్టేట్స్ అత్యధిక మూలధనాన్ని (54శాతం) సేకరించాయి. ఉత్తర భారతదేశానికి చెందిన కంపెనీలు 23.18శాతం మొత్తాన్ని సమీకరించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం ఉంది.

# పాంక్రియాటిక్ క్యాన్సర్.. యమ డేంజర్!

**హైదరాబాద్ :** ఓ పెద్దాయన కండ్లు రెండు నెలల నుంచి పసుపు రంగులో ఉన్నాయి. దీంతో ఆయన ఆర్ఎంపీ వైద్యుణ్ని సంప్రదించాడు. అతను కామెర్లు అని చెప్పి రెండు నెలల నుంచి అతనికి యాంటి బయాటిక్స్‌తో చికిత్స ప్రారంభించాడు. కానీ పరిస్థితి మెరుగు పడలేదు. మరో వ్యక్తి 10 సంవత్సరాల నుంచి మధుమేహంతో బాధపడుతున్నాడు. అతని చక్కెర స్థాయిలు నియంత్రణలోనే ఉండేవి. కానీ ఓ నెల్లాళ్లుగా అదుపు తప్పాయి. పైగా క్రమంగా బరువు తగ్గుతున్నాడు. ఎప్పటికప్పుడు అలసిపోతున్నాడు. ఈ పరిస్థితికి కారణం అతని చక్కెర స్థాయిలా?ఇలాంటి సందేహాలతో రోగులు వైద్యుల దగ్గరికి వస్తుంటారు. కానీ చాలామంది తాము పాంక్రియాటిక్ క్యాన్సర్‌తో బాధపడుతున్నామనే అవగాహన ఉండదు. ఇంకొంతమందిలో అయితే వారి కుటుంబంలో పాంక్రియాటిక్ క్యాన్సర్ చరిత్ర ఉంటుంది. అలాంటప్పుడు ఆ వ్యాధి వారికి కూడా వస్తుందా అనే సందేహం తలెత్తుతుంది. సమస్య ఏదైనా సరే సరైన సమయంలో డాక్టర్లను సంప్రదించి రోగ నిర్ధారణ చేయించుకోవాలి. తగిన చికిత్స విధానాలను అనుసరించాలి. అప్పుడే నూరేండ్ల ఆరోగ్యకరమైన జీవితం మన సొంతమవుతుంది. పాంక్రియాస్ (క్లోమ (గ్రంథి) పొట్ట పైభాగంలో కడుపు వెనుక భాగంలో ఉంటుంది. పాంక్రియాస్ మన పొత్తికడుపులో ముఖ్యమైన అవయవం. జీర్ణాశయం లోపలి భాగంలో పేగు, ఇతర అవయవాలకు రక్తం సరఫరా చేసే ప్రధాన రక్త నాళాలు, నరాలకు దగ్గరగా ఉంటుంది. ఇది మనం తినే ఆహారాన్ని జీర్ణం చేయడంలో సాయపడుతుంది. రక్తంలో చక్కెరలను సమతుల్యం చేయడంలో దోహదపడుతుంది. శరీరంలో ఇతర అవయవాల మాదిరిగానే క్లోమ గ్రంథిలో కూడా కణుతులు అభివృద్ధి చెందుతాయి.



అలాగని పాంక్రియాస్‌లో కనిపించే కణుతులన్నీ క్యాన్సర్ అని భయపడకూడదు. వీటిలో చాలావరకు క్యాన్సర్ కానివే ఉంటాయి. కొన్ని సందర్భాల్లోనే క్యాన్సర్ కణుతులై ఉంటాయి. కాబట్టి పాంక్రియాటిక్ క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలి. ఆలస్యం అమృతం విషం!ఇతర క్యాన్సర్లతో పోలిస్తే పాంక్రియాటిక్ క్యాన్సర్ వ్యాప్తి భారతదేశంలో తక్కువగానే ఉంది. పాంక్రియాటిక్ క్యాన్సర్ స్వభావం వల్ల, అదేవిధంగా దానిమీద అవగాహన లేకపోవడం వల్ల ఇది ఆలస్యంగా నిర్ధారణ అవుతుంది. దీంతో 80 శాతం కంటే ఎక్కువ మంది రోగులు రోగ నిర్ధారణ సమయానికి శస్త్రచికిత్సకు అనుకూలించరు. అదే వ్యాధి తొలిదశలోనే డాక్టర్లను సంప్రదిస్తే వ్యాధి నిర్ధారణ జరుగుతుంది. నివారణ కూడా మెరుగ్గా ఉంటుంది. కానీ, చాలామంది వ్యాధి ముదిరిన తర్వాతే చికిత్సకు వస్తుంటారు. ఫలితంగా 50 శాతం రోగులు తీవ్రమైన దశలో ఉన్నప్పుడు 3 నెలల్లోనే మరణిస్తారు. 98 శాతం రోగులు చివరి వరకు పోరాడి మరణిస్తారు. చికిత్స తీసుకున్న తర్వాత 10 నుంచి 15 శాతం మంది 5 సంవత్సరాల మనుగడతో జీవిస్తారు. పాంక్రియాటిక్ క్యాన్సర్‌ను ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ సంబంధ మరణాలలో రెండో అత్యంత సాధారణ కారణంగా పరిగణిస్తారు. అలానే ఐదో అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.కారణాలు వివిధ రకాలుపాంక్రియాటిక్ క్యాన్సం వయసు, ధూమపానం, మద్యపానం, మధుమేహం, ఊబకాయం, జన్యుపరంగా వచ్చే కుటుంబ చరిత్ర, మాంసం, కొవ్వు ఆహారాలు, దీర్ఘకాలిక, వంశపారంపర్య పాంక్రియాటైటిస్, అదేవిధంగా కొన్ని ప్రత్యేకమైన రుగ్మతలతో ముడిపడి ఉంటుంది. కొన్ని రకాలైన రసాయనాల బారినపడటం కూడా ప్రమాదాన్ని పెంచుతుంది. అయితే, పాంక్రియాటిక్ క్యాన్సర్ వచ్చే ముప్పును ఫైబర్ అధికంగా ఉండే ఆహారం, పండ్లు, కూరగాయలు తగ్గిస్తాయి. ఇక పాంక్రియాటిక్ క్యాన్సర్లలో 5 నుంచి 10 శాతం వంశపారంపర్యంగా వచ్చేవి కావడంతో కుటుంబసభ్యులకు డాక్టర్లు జన్యుపరమైన సలహాలు, పరీక్షలు సూచిస్తారు. ఇక పాంక్రియాటిక్ క్యాన్సర్ నిర్ధారణ సాధారణంగా అనేక దశలను కలిగి ఉంటుంది. మొదట సంబంధిత వైద్యుడు రోగి ఆరోగ్య చరిత్రను తెలుసుకుంటాడు. ఏవైనా అనుమానాస్పద లక్షణాలు, సంకేతాలు ఉన్నాయేమో పరిశీలిస్తాడు. లక్షణాలు అభివృద్ధి చెందే సమయానికి చాలామంది రోగుల్లో వ్యాధి చికిత్సకు లొంగే పరిస్థితి ఉండదు. దీంతో నివారణ రేటు తగ్గుతుంది. ఎందుకంటే అనేక లక్షణాలు అస్పష్టంగా ఉండటంతో పాంక్రియాటిక్ క్యాన్సర్ తరచుగా నిర్లక్ష్యానికి గురవుతుంది. కాబట్టి, ఈ కింది లక్షణాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సూచనలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించాలి.

# చలికాలంలో రోజూ ఆకుకూరలను తింటే ఎన్నో లాభాలు..!



**హైదరాబాద్ :** చలికాలంలో మనకు అనేక రకాల సీజనల్ పండ్లు, కూరగాయలు లభిస్తుంటాయి. అలాగే ఆకుకూరలు కూడా ఈ సీజన్‌లో మనకు విరివిగా లభ్యమవుతుంటాయి. కనుక సీజన్‌లో లభించే వాటిని తినాలి. ముఖ్యంగా తరచూ ఆకుకూరలను ఆహారంలో భాగం చేసుకోవాలి. పాలకూర, గోంగూర, తోటకూర, బచ్చలికూర వంటి ఆకుకూరలు ప్రస్తుతం మార్కెట్‌లోకి ఎక్కువగా వస్తాయి. కనుక ఆకుకూరలను కచ్చితంగా తినాల్సి ఉంటుంది. వీటిల్లో అనేక రకాల విటమిన్లు, మినరల్స్‌తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఆకుకూరలను తింటే ఈ సీజన్‌లో మనకు వచ్చే వ్యాధుల నుంచి బయట పడవచ్చు. అలాగే ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. శరీరానికి పోషకాలు సైతం అందుతాయి. చలికాలంలో ఆకుకూరలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.పాలకూర, మెంతి ఆకులు..పాలకూర గురించి అందరికీ తెలుసు. అయితే చలికాలంలో మనకు ఇది ఎక్కువగా లభిస్తుంది. దీంట్లో ఐరన్, క్యాల్షియం, విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. ఎముకలను దృఢంగా మారుస్తాయి. పాలకూరను సూప్‌లు, సలాడ్స్ లేదా ఇతర కూరల్లోనూ వేసి తినవచ్చు. లేదా పనీర్‌తో కలిపి కూడా తీసుకోవచ్చు. దీంతో ఎంతో లాభం ఉంటుంది. అలాగే మెంతి ఆకులు కూడా మనకు ఈ సీజన్‌లో ఎక్కువగానే లభిస్తాయి. మెంతి ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులతో మనం తరచూ పప్పు లేదా పచ్చడి చేస్తుంటాం. మెంతి ఆకులను తినడం వల్ల షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మెంతి ఆకులతో పరాఠాలను తయారు చేసి తినవచ్చు. లేదా ఇతర కూరల్లోనూ ఈ ఆకులను వేసి తినవచ్చు. దీంతో ఆరోగ్యంగా ఉంటారు.తోటకూర..తోటకూర మనకు మార్కెట్‌లో రెండు రకాల రంగుల్లో లభిస్తుంది. ఆకుపచ్చ, ఊదా రంగుల్లో ఉండే తోటకూర మనకు అందుబాటులో ఉంటుంది. తోటకూరలో ఐరన్, క్యాల్షియం, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తహీనతను తగ్గిస్తాయి. అలాగే ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తోటకూరను ఈ సీజన్‌లో తినడం వల్ల శరీరాన్ని సైతం వెచ్చగా ఉంచుకోవచ్చు. తోటకూరను నేరుగా కూర చేసి తినవచ్చు. లేదా ఇతర కూరగాయలతోనూ వండుకోవచ్చు. తోటకూరతో పప్పు చేసి తింటే ఎంతో రుచిగా ఉంటుంది.ముల్లంగి ఆకు..సాధారణంగా చాలా మంది ముల్లంగిని ఆహారంలో భాగంగా తింటారు. కానీ ముల్లంగి ఆకులను కూడా మనం తినవచ్చు. వీటితోనూ కూరలు చేసుకోవచ్చు. ముల్లంగి ఆకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా క్యాల్షియం, విటమిన్ సి, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ముల్లంగి ఆకులను కూడా వివిధ రకాల కూరగాయలతో కలిపి వండి తినవచ్చు. అలాగే గోంగూరను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచుతుంది. దీంతో పచ్చడి, పప్పు చేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే చుక్క కూరను కూడా తినవచ్చు. ఇందులోనూ విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగాల నుంచి రక్షిస్తాయి. ఇలా పలు ఆకు కూరలను చలికాలంలో తింటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

# సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్..! 97లక్షలపైగా చికెన్ బిర్యానీలు ఆర్డర్ చేసిన హైదరాబాదీలు..!


**హైదరాబాద్ :** అది పార్టీ అయినా.. సందర్భం ఏదైనా అందరికీ మొదట గుర్తుకు వచ్చేది బిర్యానియే. ఈ వంటకం భారతీయులకు ఇష్టమైన ఎంపికగా నిలిచింది. ఈ క్రమంలో ఆన్‌లైఫుడ్ ఫుడ్ డెలివరీ రంగంలోనే బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలుస్తూ వస్తున్నది. తాజాగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది స్విగ్గి. వరుసగా తొమ్మిదో సంవత్సరం ఆన్‌లైన్ ఆర్డర్లలో బిర్యానీ అగ్రస్థానంలో నిలిచి.. భారతీయులకు ప్రియమైన వంటకంగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 22 వరకు 8.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేయగా.. ప్రతి నిమిషానికి 158 బిర్యానీలు, సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్ చేశారు.దీని తర్వాత, దోస 2.3 కోట్ల ఆర్డర్‌లతో రెండవ స్థానంలో నిలిచింది. స్విగ్గి 'ఫుడ్ ట్రెండ్ రిపోర్ట్' ప్రకారం.. బిర్యానీ వరుసగా తొమ్మిదవ సంవత్సరం అత్యధికంగా ఆర్డర్లు సాధించింది. 4.9లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లుగా పేర్కొంది. ఇందులో హైదరాబాదీలు అత్యధికంగా చికెన్ బిర్యానీని 97 లక్షలకుపైగా ఆర్డర్ చేశారు. ఆ తర్వాత 77 లక్షల ఆర్డర్లతో బెంగళూరు రెండో స్థానంలో, 46 లక్షల



ఆర్డర్లతో చెన్నై మూడో స్థానంలో నిలిచాయి. రాత్రి సమయంలో ఎక్కువగా తిన్న ఫుడ్‌లలో చికెన్ బర్గర్ నిలిచింది. రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య 18.4లక్షల చికెన్ బర్గర్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ రిపోర్ట్ పేర్కొంది.ఇక మసాలా దోసలో బెంగళూరు ఆధిపత్యాన్ని కొనసాగించింది. బెంగళూరు వాసులు జనవరి ఒకటి నుంచి నవంబర్ 22 మధ్య 25లక్షల దోసెలను ఆర్డర్ చేశారు. ఢిల్లీ, చండీగడ్, కోల్‌కతాలో చోలే, ఆలూ పరాఠా, కచోరీలకు ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. ఇక బెంగళూరుకు చెందిన ఓ స్విగ్గీ యూజర్ ఏకంగా ఏడాదిలో పాస్తా కోసం రూ.49,900 వెచ్చించాడు. దాదాపు 55 ఫెటుక్సిన్ ఆల్ఫ్రెడో, 40 మాక్, చీజ్.. 30 స్పఘెట్టి కోసం ఆర్డర్ పెట్టాడు.ఈ ఏడాది లంచ్ కోసం కంటే డిన్నర్‌కి 29శాతం ఎక్కువగా 21.5 కోట్లు ఆర్డర్లు వచ్చాయి. 24.8 లక్షల ఆర్డర్‌లతో చికెన్ రోల్ అత్యంత ఇష్టపడే స్నాక్‌గా నిలిచింది. 16.3 లక్షల ఆర్డర్లతో చికెన్ మోమోస్ రెండో స్థానంలో, 13 లక్షల ఆర్డర్లతో పొటాటో ఫ్రైస్ మూడో స్థానంలో నిలిచాయి. నివేదిక ప్రకారం, డెలివరీ బాయ్స్ మొత్తం 1.96 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ లెక్కన కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు 5.33లక్షల సార్లు ప్రయాణించడంతో సమానమని పేర్కొన్నారు. ముంబయికి చెందిన కపిల్ కుమార్ పాండే అత్యధికంగా 10,703 ఆర్డర్‌లను డెలివరీ చేశారు. కోయంబత్తూరుకు చెందిన కాళీశ్వరి ఎం మహిళ 6,658 నివేదిక పేర్కొంది.

# శ్రీశైలం మల్లన్న భక్తులకు అలెర్ట్.. ఆ రోజున స్పర్శ దర్శనం బంద్..!

**శ్రీశైలం :** ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో జనవరి ఒకటిన మల్లికార్జున స్వామి స్పర్శ దర్శనం రద్దు చేస్తున్నట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు. సెలవు, న్యూ ఇయర్ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భక్తులకు జనవరి ఒకటిన కేవలం అలంకార దర్శనాలు కల్పించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మల్లికార్జున స్వామివారి ఆర్జిత గర్భాలయ అభిషేకాలు, ఆర్జిత సామూహిక అభిషేకాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయాస్తమాన సేవ, ప్రాతఃకాల సేవ, ప్రదోషకాల సేవలను సైతం నిలిపివేసినట్లు చెప్పారు.సర్వదర్శనం క్యూలైన్లలోని భక్తులకు



ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు భక్తులందరికీ త్వరితగతిన స్వామివార్ల దర్శనాలు కల్పించేందుకు వీలుగా నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. క్యూకాంప్లెక్సులో భక్తులకు సమయానుసారంగా మంచినీరు, అల్పాహారం అందజేయనున్నట్లు వివరించారు. ఉదయం 10.30 గంటల నుంచే అన్నప్రసాద భవనంలో ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. దర్శనాలు ప్రారంభమైనప్పటి నుంచి భక్తులకు లడ్డు ప్రసాద క్రయకేంద్రాల్లో లడ్డు ప్రసాదాలు అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు.

# బైక్‌ను ఢీ కొట్టి ఈడ్చుకెళ్లిన ట్రక్కు.. ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు యువకులు..



**హైదరాబాద్ :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అతివేగంగా వెళ్తున్న ట్రక్కు ముందు వెళ్తున్న బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. అనంతరం 100 మీటర్ల వరకూ అలాగే ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.ఆగ్రాలోని వాటర్ వర్క్స్ రోడ్డులో ఆదివారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో ఇద్దరు యువకులు బైక్‌పై వెళ్తుండగా.. వెనుకనుంచి అతివేగంగా వస్తున్న ఓ ట్రక్కు వెనుక నుంచి బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ క్రమంలో ట్రక్కు ముందు భాగంలో బైక్‌తోపాటు ఆ ఇద్దరు యువకులు చిక్కుకుపోయారు. ఓ యువకుడి తల ట్రక్ ముందు టైరుకు అడుగు దూరంలో ఉంది. ఆ ఇద్దరు యువకులు ప్రాణ భయంతో కాపాడండి అంటూ కేకలు వేస్తున్నా ట్రక్కు డ్రైవర్ అవేవీ పట్టించుకోకుండా వేగంగా వెళ్లసాగాడు.అటుగా వెళ్తున్న వాహనదారులు ఈ తతంగాన్నంతా గమనించి ట్రక్కును ఓవర్‌టెక్ చేసి ఆపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఆ ఇద్దరు యువకులను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. పోలీసులు వచ్చే సరికి ఆ ట్రక్కు డ్రైవర్‌కు స్థానికులు దేహశుద్ధి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. కోస్తాంధ్రకు భారీ వర్షం సూచన



**అమరావతి :** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం వల్ల దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే అవకాశముందని పేర్కొన్నారు. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని , మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.రాష్ట్రంలోని కళింగపట్నం, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం, సహా తమిళనాడులోని వివిధ పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. చేశారు. అల్పపీడనం తీరానికి సమీపంలో కదులుతున్న నేపథ్యంలో మేఘాలు కమ్ముకుని చలిగాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో గురువారం వరకు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అధికారులు వివరించారు

# హిమాచల్‌పై మంచు దుప్పటి.. జాతీయ రహదారులు సహా 170 రోడ్లు మూసివేత..!



**హైదరాబాద్ :** ప్రముఖ కొండ ప్రాంతమైన హిమాచల్ ప్రదేశ్ భారీగా మంచు కురుస్తోంది అక్కడ ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపిలేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ఎక్కడ చూసినా మంచు దిబ్బలే దర్శనమిస్తున్నాయి. ఇళ్లు, రహదారులు, వాహనాలు, చెట్లపై భారీగా హిమపాతం పడుతోంది. దీంతో ఆయా ప్రాంతాలు కనుచూపుమేర శ్వేత వర్ణం అలుముకున్నాయి.రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం మనాలీ, రాజధాని సిమ్లా సహా తదితర ప్రాంతాలను మంచు దుప్పటి కప్పేసింది. అక్కడ రోడ్లన్నీ శ్వేతవర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హిమపాతం పేరుకుపోయింది. దీంతో స్థానిక ప్రజలు, పర్యాటకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మంచు పరిస్థితుల దృష్ట్యా అధికారులు పలు రహదారులను మూసివేశారు. మూడు జాతీయ రహదారులు సహా 174 రోడ్లను మూసివేసినట్లు అధికారులు మంగళవారం తెలిపారు.

# మనాలీలో భారీగా హిమపాతం.. చిక్కుకుపోయిన 1,000కి పైగా వాహనాలు..



**హైదరాబాద్ :** ఉత్తరాదిని మంచు దుప్పటి కప్పేసింది జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ చాలా ప్రాంతాల్లో విపరీతంగా మంచు పడుతోంది. దీంతో ఆయా ప్రాంతాలు కనుచూపు మేర శ్వేత వర్ణంతో ఆకట్టుకుంటున్నాయి. ఎటుచూసినా మంచు దుప్పటి పరుచుకుని ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మనాలీతోపాటు రాజధాని సిమ్లాలో దట్టంగా మంచు కురుస్తోంది. హిమపాతం భారీగా పడుతుండటంతో పర్యాటకులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విపరీతమైన మంచు కారణంగా రోహతంగ్ మధ్య సోమవారం రాత్రి దాదాపు వెయ్యికి పైగా వాహనాలు చిక్కుకుపోయాయి. దట్టంగా మంచు కురుస్తుండటంతో ముందు వాహనాలు కనిపించని పరిస్థితి. దీంతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. 700 మందికిపైగా పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా, ఏటా క్రిస్మస్, నూతన సంవత్సరం నేపథ్యంలో డిసెంబర్ చివరి వారంలో మనాలీ, సిమ్లాకు పర్యాటకులు పోటెత్తుతుంటారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన ఏడాదికి స్వాగతం పలికేందుకు దేశ నలుమూలల నుంచి భారీగా తరలివస్తుంటారు. దీంతో ఆయా ప్రాంతాలన్నీ పర్యాటకులతో కిటకిటలాడుతుంటారు. గత కొద్ది రోజులుగా వేల సంఖ్యలో వాహనాలు మనాలీ, సిమ్లాకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు భారీగా మంచు పడుతుండటంతో రాష్ట్రంలోని పలు రోడ్లను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు.

# అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. కోటి విరాళం



**తిరుమల :** తిరుపతి లక్కీ ఫర్ యూ ఎగ్జిమ్స్ కంపెనీకి చెందిన సూర్య పవన్ కుమార్ అనే భక్తుడు టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు ఒక కోటి 10వేల 116 రూపాయలు విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుపతిలో టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఈవో, అదనపు ఈవో అభినందించారు.తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 28 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 16 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 65,656 మంది భక్తులు దర్శించుకోగా 24,360 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా స్వామివారికి రూ. 4.15 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చండీగఢ్ కార్పొరేషన్ మీటింగ్‌లో రసాభాస.. కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్‌ల కొట్లాట



**హైదరాబాద్ :**చండీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ మీటింగ్ రసాభాసగా మారింది. కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు కొట్లాడుకున్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇటీవల రాజ్యసభలో బీఆర్ ఆంబేద్కర్‌ను కించపర్చేలా వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్, ఆప్ కౌన్సిలర్‌లు తప్పుంట్టారు. ఈ మేరకు అమిత్ షాకు వ్యతిరేకంగా కార్పొేంషన్‌లో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి, దానికి ఆమోదముద్ర వేయించుకున్నారు.అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని కూడా ఆ తీర్మానంలో డిమాండ్ చేశారు. దాంతో ఈ తీర్మానంపై ఓటింగ్‌కు పోల్ ఆఫీసర్‌గా వ్యవహరించిన అనిల్ మాషీ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. రాహుల్‌గాంధీపై ఉన్న ఇండియా హెరాల్డ్ కేసును ప్రస్తావించారు. అది కార్పొరేషన్‌లో కాంగ్రెస్, బీజేపీల మధ్య గొడవకు దారితీసింది. ఇరు పార్టీల సభ్యులు బాహాబాహీకి దిగారు. కాంగ్రెస్ హయాంలోనే అంబేద్కర్‌కు అవమానం జరిగిందని, భారత ప్రధాని నెహ్రూ హయాంలోనే అంబేద్కర్‌ను అవమానించారని బీజేపీ కౌన్సిలర్‌లు ఆరోపించారు. దాంతో కాంగ్రెస్ కౌన్సిలర్‌లు బీజేపీపై మండిపడ్డారు. రెండు పార్టీల సభ్యులు ఒకరిపై ఒకరు బాహాబాహీగా దిగడంతో గం దర గోళం నెలకొంది. ఈ గందరగోళానికి సంబంధించిన చూడవచ్చు.

# పులి పంజలా కొట్టగలిగే శక్తి మాలో ఉంది.. ఏపీ కూటమికి వైసీపీ కీలక నేత హెచ్చరిక




**అమరావతి :** వైసీపీ కీలక నేత ఏపీ కూటమి ప్రభుత్వానికి ఘాట్‌గా హెచ్చరించారు. హత్యకేసులో గుంటూరు జైలులో ఉన్న మాజీ ఎంపి నందిగాం సురేష్‌ను వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్‌సజ్జల రామకృష్ణారెడ్డి మాజీ మంత్రి అంబటి రాంబాబు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు.మాజీ ఎంపీ సురేష్‌పై ఆధారాలు లేకుండా కేసులు పెట్టి జైలులో ఉంచారని తెలిపారు. వైసీపీ హయాంలో చట్టం తన పని చేసుకుని వెళ్లిందని పేర్కొన్నారు. చట్టంలో ఉన్న లొసుగులను ఉపయోగించి వైసీపీ నాయకులను అక్రమంగా జైల్లో పెడుతున్నారని విమర్శించారు. సీఎం కొడుకే ఫోన్ చేసి సురేష్‌ను ఎలా ఉంచాలనేది పోలీసు అధికారులకు ఆదేశిస్తున్నారని ఆరోపించారు.గుంట నక్కల్లా వ్యవహరించడం వైసీపీకి తెలియదని, ముక్కుసూటి తనమే తమకు తెలుసని అన్నారు. నాలుగేళ్లలో తాము అధికారంలోకి వస్తే మా కార్యకర్తలు చెప్పినా కూడా వినే పరిస్థితి ఉండదని, మీ కంటే బలంగా పులి పంజలా కొట్టగలిగే శక్తి వైసీపీకి ఉందని స్పష్టం చేశారు. వేధించడం అంటే ఎలా ఉండాలో వైసీపీకి నేర్పుతుందని వ్యాఖ్యనించారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా టీడీపిస్టమ్‌ను మేనేజ్ చేసుకుంటూ వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తరువాత మరింత మేనేజ్ చేసుకుంటున్నారని విమర్శించారు. అధికారం ఇచ్చింది ప్రజల శ్రేయస్సు కోసమని ప్రతిపక్షాలపై కక్ష తీర్చు కోవ డానికి కాదని అన్నారు. చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు ఎల్లకాలం చెల్లవని సజ్జల పేర్కొన్నారు.

# కేన్-బెట్వా నదీ అనుసంధానం ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన




**ఛాతర్‌పూర్:** కేన్-బెట్వా నదీ అనుసంధానం జాతీయ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి నూరవ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జాతీయ ప్రణాళికలో భాగంగా దేశంలో తొలిసారి నదీ అనుసంధానం ప్రాజెక్టు కార్యం రూపం దాల్చింది. మధ్యప్రదేశ్‌లోని ఛాతర్‌పూర్‌లో దౌదెన్ డ్యామ్‌ను నిర్మిస్తున్నారు.కేన్ నదిలో ప్రవహించే అదనపు నీటిని.. ఉత్తరప్రదేశ్‌లోని బెట్వా నదికి తరలిస్తారు. 2021లోనే ఈ ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం దక్కింది. కేబీఎల్పీ ప్రాజెక్టు కోసం సుమారు 44,605 కోట్లు ఖర్చు చేయనున్నారు. రాజకీయ, పర్యావరణ కారణాల వల్ల ప్రాజెక్టు ఆలస్యం అయ్యింది.నదీ అనుసంధానం ద్వారా యూపీలోని బేట్వా నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న బుందేలండ్‌లో పంటల సాగును పెంచనున్నారు. సుమారు 77 మీటర్ల ఎత్తు, రెండు కిలోమీటర్ల వెడల్పుతో కేన్-బెట్వా ప్రాజెక్టు కోసం డ్యామ్‌ను నిర్మిస్తున్నారు.
పన్నా టైగర్ రిజర్వ్ ఫారెస్టులో ఈ ప్రాజెక్టును కడుతున్నారు. దౌధాన్ డ్యామ్‌తో పాటు సుమారు 230 కిలోమీటర్ల కెనాల్ కూడా నిర్మించనున్నారు.

# ఈ క్రైస్తవ బిడ్డలు ఏం పాపం చేశారు.. రేవంత్ రెడ్డి గారూ..? : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




**హైదరాబాద్ :** క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు అందరూ సిద్ధమయ్యారు. చర్చిలు కళకళలాడుతున్నాయి. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు కూడా క్రిస్మస్ పండుగకు హాలీడేస్ ఇచ్చాయి. కానీ రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాలకు సీఎం రేవంత్ రెడ్డి సెలవులు ప్రకటించలేదు. సెలవులు ఇవ్వకపోవడంతో గురుకులాల్లో చదువుతున్న క్రిస్టియన్ విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు.ఈ క్రైస్తవ బిడ్డలు ఏం పాపం చేసింద్రు రేవంత్ రెడ్డి గారూ..? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. అందరి పిల్లల లాగా వీళ్లకు కూడా పండగ పూట వాళ్ళ తల్లిదండ్రులతో కలిసి సరదాగా గడిపే అవకాశం ఉండాలె కదా? మీ రాహుల్ గాంధీ చెప్తున్న లౌకితత్వం అంతా ఉట్టిదేనా? అని సీఎం రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.
ప్రతి సంవత్సరం ఇచ్చిన విధంగానే ఈ ఏడాది కూడా 3 రోజులు క్రిస్మస్ సెలవులి వ్వాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీకి చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఏడాది సెలవులను ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని సొసైటీలో ప్రతి సంవత్సరం 24,25,26న సెలవులు ఇచ్చేవారు. ఈ ఏడాది ఇప్పటివరకు ఆదేశాలు జారీ చేయలేదు. విద్యార్థులను ఇళ్లకు పంపకపోవడంతో ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు వాగ్వాదానికి దిగుతున్నారు. తమకు అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని, దానికి కూడా విద్యార్థులను పంపకపోతే ఎలా అని మండిపడుతున్నారు.

# చైనా నుంచి 40 స్టీల్త్ ఫైటర్ విమానాలు కొనుగోలు చేయనున్న పాకిస్తాన్



**న్యూఢిల్లీ:** చైనా స్టీల్త్ యుద్ధ విమానాలను పాకిస్థాన్ కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయి. చైనాకు చెందిన జే-35ఏ అడ్వాన్స్‌డ్ మిలిటరీ విమానాలను.. కొనుగోలు చేయాలని పాకిస్తాన్ భావిస్తున్నది. సుమారు 40 విమా నాలను ఆ దేశం ఖరీదు చేసే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ డీల్ కుదిరితే.. జే-35ఏ స్టీల్త్ ఫైటర్ విమానాలు .. తొలిసారి చైనా దాటి బయటి ప్రపంచంలో కనబడనున్నాయి. డ్రాగన్ దేశం కూడా తొలిసారి అత్యాధునిక మిలిటరీ విమానాలను మరో దేశానికి అమ్మేందుకు ఆసక్తి కనబరుస్తోంది.జే-35ఏ రెండవ ఫిఫ్త్ జనరేషన్ స్టీల్త్ ఫైటర్ విమానం.

# హమాస్ నేత హనియాను చంపింది మేమే.. అంగీకరించిన ఇజ్రాయెల్ హమాస్ నేత ఇస్మాయిల్



**వాషింగ్టన్:** హమాస్ నేత ఇస్మాయిల్ హనియాను అంతమొందించింది తామేనని ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ ఏడాది జూలై 31న అప్పటి హమాస్ పొలిటికల్ చీఫ్ హనియా ఇరాన్‌లో హత్యకు గురయ్యాడు. టెహ్రాన్‌లోని ఆయన నివాసంపై జరిగిన వైమానిక దాడిలో ఆయన మరణించిన విషయం తెలిసిందే. తాజాగా ఆయనను చంపింది తామేనని ఇజ్రాయెల్ తొలిసారిగా ప్రకటించింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రి కాట్జ్ వెల్లడించారు. ఇటీవలి కాలంలో హౌతీ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై ఎక్కువగా క్షిపణులు ప్రయోగిస్తున్నారని, వారికి ఓ స్పష్టమైన సందేశం ఇవ్వాలనుకుంటున్నానంటూ హమాస్, హెజ్బొల్లాలను ఓడించామన్నారు. ఇరాన్ రక్షణ, ఉత్పత్తి వ్యవస్థలను నాశనం చేశామని, సిరియాలో బషర్ అల్ అసద్ పాలననను పడగొట్టామని తెలిపారు. హనియా, సిన్వర్, నస్రల్లాలను హతమార్చామని వెల్లడించారు. యెమెన్‌లోని హౌతీలకు కూడా గట్టి దెబ్బ తప్పదంటూ హెచ్చరించారు.జూలై 31న ఇరాన్ కొత్త అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన హనియా.. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత దాడి జరిగింది. లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఇరాన్ మద్దతు గల హెజ్బొల్లా టాప్ కమాండర్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ మంగళవారం సాయంత్రం ప్రకటించగా.. దానికి కొద్ది గంటల తర్వాతనే ఈ పరిణామం చోటుచేసుకుంది. దీంతో ప్లాన్ ప్రకారమే హనియేను ఇజ్రాయెల్ హత్యచేసిందని ఇరాన్ అప్పట్లోనే ఆరోపించింది. హనియా ఎవరంటే..హనియా 1963లో గాజా సిటీకి సమీపంలోని ఒక శరణార్థి శిబిరంలో జన్మించాడు. 1980లో హమాస్ గ్రూపులో చేరగా.. 1990లో తొలిసారిగా హనియా పేరు వెలుగులోకి వచ్చింది. హమాస్ వ్యవస్థాపకుడు అహ్మద్ యాసిన్‌కు అత్యంత సన్నిహితుడిగా మెలిగిన హనియా.. 2004లో ఇజ్రాయెల్ దాడుల్లో యాసిన్ మరణించిన తర్వాత గ్రూపులో కీలక వ్యక్తిగా ఎదిగాడు. 2006లో పాలస్తీనా స్టేట్ ప్రధానిగా ఎంపికై గాజా స్ట్రిప్‌ను పాలించాడు. 2017లో హమాస్ చీఫ్‌గా ఎన్నికైన హనియాను.. అమెరికా ప్రపంచ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. 2019లో ఆయన గాజా స్ట్రిప్‌ను వీడిన ఆయన ఖతార్‌లో ఏర్పర్చుకున్నారు.

# ప్రయాణికులకు అలర్ట్.. కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఆలస్యం




**హైదరాబాద్ :**సికింద్రాబాద్ చేరాల్సిన కృష్ణా ఎక్స్ ప్రెస్ రైలు ఈరోజు ఇంకా రాలేదు. దీంతో ఈ ట్రెన్ కోసం చూస్తున్న ప్రయాణికులు అలాగే వేచి చూస్తున్నారు. అయితే ఈ ట్రెన్ ఆరు గంటల ఆలస్యంగా నడుస్తుందని అధికారులు తెలిపారు. ఈ రైలు తిరుపతి నుంచి సికింద్రాబాద్ మీదుగా ఆదిలాబాద్‌కి వెళ్లాల్సి ఉంది. రైల్వే ట్రాక్‌పై పలు మార్పుల కారణంగా రైలు ఆలస్యం అవుతుందని అధికారులు ప్రకటించారు. దీంతో ఈ ట్రెన్ కోసం వచ్చి టిక్కెట్లను తీసుకున్న ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇతర ట్రెన్లు కూడా ఆలస్యం..రైలు సమయానికి రాకపోవడంతో ప్రయాణికులు ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. కొంతమంది రైలు ఆలస్యానికి సంబంధించిన సమాచారం కోసం అధికారులను సంప్రదించారు. అధికారులు ఈ ఆలస్యం గురించి వివరించారు. రైల్వే ట్రాక్ పనుల కారణంగా ప్రస్తుత సమయంలో పలు మార్పులు అవసరం అవుతున్నాయని చెప్పారు. అందువల్ల సమయానికి కృష్ణా ఎక్స్ ప్రెస్ రైలు రావడం కష్టం అయ్యిందన్నారు. అధికారులు ప్రస్తుత పరిస్థితిని చెక్ చేస్తూ, రైలు త్వరగా ప్రారంభం అవుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో రైల్వే అధికారులు ప్రస్తుత పరిస్థితిని త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు.
ఏర్పాట్లు చేస్తున్నారాఅయితే సికింద్రాబాద్‌లో ఈ ట్రెన్ ఆలస్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులకు ఏవైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారా అనే దానిపై సమాచారం లేదు. ఈ ట్రెన్ ఆలస్యం వల్ల ఇతర రైలు ప్రయాణాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నేడు రైళ్లలో ప్రయాణం చేసే అధికారులు సూచిస్తున్నారు.

# దేశ ప్రజల గుండెల్లో గాయమైంది




**హైదరాబాద్, డిసెంబర్ 24:** దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం నాడు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరబాద్ కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు.అంబేద్కర్‌పై ద్వేషం బయటపడింది: కొప్పుల రాజు

ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొన్నారు.అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి: భట్టిమరోవైపు ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబే ద్కర్‌ను అవమానించిన అమీషాపై చర్యలు తీసుకోవాలన్నారు.ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీ యులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందిం చారనా న్నరు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హెూం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో రాబోయేది బీజేపీ పాలనే..



**హైదరాబాద్ :**రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. సోమవారం ముషీరాబాద్‌కు చెందిన బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ డా.కె.లక్ష్మణ్‌ను కలిసి ముషీరాబాద్‌అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. సోమవారం ముషీరాబాద్‌కు చెందిన బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గంజాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎంపీ డా.కె.లక్ష్మణ్‌ను కలిసి ముషీరాబాద్‌అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నేతలు తమ స్వార్థ రాజకీయాల కోసం ప్రజా సమస్యలను పక్కనపెట్టి విమర్శలకు దిగుతున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుప్రీయనవీన్‌గౌడ్,
నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ రమేషరామ్, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ గడ్డం నవీన్, నాయకులు మంగ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర వాసులకు బిగ్ అలెర్ట్..

**హైదరాబాద్:** సాయినగర్ 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా వివేకానందనగర్ ఫీడర్ పరిధిలో మంగళవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు బోడుప్పల్ ఏఈ ఎన్.వేణుగోపాల్‌తెలిపారు. 11కేవీ మారుతీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఆయన తెలిపారు. మణికంఠనగర్, వివేకానందనగర్, శ్రీలక్ష్మినగర్, లెక్చరర్స్‌కాలనీ, ఎన్ఐఎన్‌కాలనీ, ఐఐసీటీకాలనీ, భీంరెడ్డికాలనీ, అశోక్‌నగర్, గ్రీన్‌సిటీకాలనీ, అన్నపూర్ణకాలనీలకు చెందిన వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.
11కేవీ సరస్వతీనగర్ ఫీడర్ పరిధిలోని సరస్వతీకాలనీ, ఆర్టీఏ కార్యాలయం వీధి, ఎస్‌వీఎం హాస్టల్ వీధి, నాగోల్ మెట్రోస్టేషన్ పరిధిలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు, శిల్పారామం ఫీడర్ పరిధిలో మధ్యా హ్నం 1:30 నుంచి 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఉప్పల్ భగాయత్ సబ్‌స్టేషన్ ఏఈ బి.కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.ఆనంద్‌బాగ్ పరిధిలో..ఆనంద్‌బాగ్ పరిధి 11 కేవీ కళ్యాణ్‌నగర్ ఫీడర్ పరిధిలోని కళ్యాణ్‌నగర్, ఎన్ఎండీసీ, ఈస్ట్ఆనం ద్‌బాగ్, బ్యాంక్‌కాలనీ, తాళ్లబస్తీ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు, ఏఎస్ఎన్‌నగర్ ఫీడర్ పరిధిలోని అనంతసరస్వతీనగర్ స్ట్రీట్ నెంబర్.1, 2, 3, షిర్డీనగర్, ఆదర్శనగర్‌లో ఉదయం 11 నుంచి 11:30 గంటల వరకు, ఈస్ట్‌చంద్రగిరి ఫీడర్ పరిధిలోని లా ల్యాణీనగర్, చంద్రగిరికాలనీ,



వినాయ క్‌నగర్‌లో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.వినాయకనగర్ పరిధిలో..వినాయకనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ మినీ ట్యాంక్‌బండ్, శారదానగర్, దేవీనగర్, డైట్, ఓల్డ్ సఫిల్‌గూడ, ఆర్‌కేనగర్, సంతోష్ నగర్ ఫీడర్ల పరిధిలోని ఆయా కాలనీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సుమన్‌క్రిస్టియానా తెలిపారు.నేరేడ్‌మెట్ పరిధిలో..వాజ్‌పేయినగర్ సబ్‌స్టేషన్ వార్షిక నిర్వహణ పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీలత తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు వాజ్‌పేయినగర్, ఆఫీసర్స్ కాలనీ, వెంకటేశ్వర్‌నగర్, గీతానగర్, బృందావనకాలనీ, జీకే కాలనీ, ప్రేమ్‌నగర్‌ఆమె పేర్కొన్నారు.

# పాత పాల్వంచ అయ్యప్పస్వామి మహాపడిపూజలో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 24 :**పాత పాల్వంచలో సోమవారం రాత్రి నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడిపూజలో లిరాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేసారు. పాత పాల్వంచలోని రజక సంఘం ఆధ్వర్యంలో 30 మంది స్వాములు నిర్వహించిన పడిపూజల్లో భజనా కార్యక్రమాలు జరిగాయి. పాల్వంచ పట్టణానికి చెందిన స్వాములు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్పస్వామి దేవాలయం పూజారి బృందావనం నరసింహమూర్తి అభిషేకాలు, పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల తోపాటు, దేవస్థానం ట్రస్ట్ సభ్యులను, గురుస్వాములను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో లినిర్వాహకులు ముదిగొండ వెంకన్న, అమరాబాదుల సీతయ్య, నల్లగట్ల నవీన్, కొమర్రాజు బ్రహ్మం, దేవాలయం ట్రస్ట్ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, బందెల శ్రీనివాస్, కనగాల రాంబాబు, మిరియాల కమలాకర్, బండి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ చిల్డ్రన్ హైస్కూల్, పాల్వంచ

## ఓపెన్ టెన్త్, ఇంటర్ 'తత్కాల్ అడ్మిషన్స్' కు దరఖాస్తుల ఆహ్వానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 24** :పాల్వంచ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 ఏప్రిల్/మే నెలలో నిర్వహించే వార్షిక పరీ క్షలకు సంబంధించి అడ్మిషన్స్ పొందగోరే అభ్య ర్థులు తత్కాల్ ద్వారా అడ్మిషన్స్ ను డిసె ంబర్ 30వ తేదీ వరకు పొందవచ్చునని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ ఐ కోఆర్డినేటర్ జి భాస్కర్ రావు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలియ ంజేసినారు. ఈ విద్యా సంవత్సరమునకు ఇదే చివరి అవకాశమని, వార్షిక పరీక్షలకు కేవ లం నాలుగు నెలల సమయం మాత్రమే ఉన్న ద ని, ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. గతంలో అడ్మి షన్స్ పొందిన వారికి ఆదివారము మరియు ఇతర సెలవు దినములలో తరగతులు నిర్వ హి ంచ బడుతున్నాయని,అభ్యర్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణులు కావాలని కోరి నా రు. మరిన్ని వివరాలకు 9866806532 నెంబర్ ను సంప్రదించాలని తెలియజేసినారు.జి. భా స్క రరావు ఏ ఐ కోఆర్డినేటర్ స్టార్ చిల్డ్రన్ హైస్కూల్, పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 9866806532

# అంబేద్కర్ కమిటీ హాల్ ని సందర్శించిన దళిత నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 24 :**పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి గ్రామప ంచాయతీ పరిధిలోని బీ.సి.యం రోడ్ లోని నూతనముగా నిర్మిస్తున్న అంబేద్కర్ కమిటీ హాల్" నీ సందర్శించిన దళిత నాయకులు కొత్త పల్లి సోమయ్య , దండోరా శ్రీనివాస్ , కటు కూరి వేంకటేశ్వర్లు , నందిగామ జయ రాజు,కటుకూరి శేఖర్ బాబు, కొత్తపల్లి రవి కుమార్,నల్లగట్ల తిరపతయ్య తదితారులు నూతన అంబేద్కర్ కమిటీ హాల్ నీ సందర్శించినరు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి పత్రం



**కోరుట్ల , డిసెంబర్24:**అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పి సి సి పిలుపు మేరకు అంబెడ్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమితాషా చేసిన వ్యాఖ్యలకు నిరసన గాఅమితాషా ను పదవి నుండి తొలగించలని డిమాండ్ చేస్తూ ఈరోజు జగిత్యాల జిల్లా కేంద్రం లో కలెక్టర్ కు వినతి పత్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందచేశారు ఈ కార్యక్రమం లోకోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఇతర నియోజకవర్గనాయకులు కార్యకర్తలతో కలసి పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో వివిధ హెూదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ కిసాన్ సెల్ ఓబీసీ సెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ఓసిలు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**కోరుట్ల , డిసెంబర్24:**కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన జాగిలం కావేరి సత్యం లకు ఎల్ ఓ సి చెప్పను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం కుమార్ అందజేశారు. టూబ మహిన్ కు మంజూరైన 60 వేళ రూపాయల విలువ గల ఎల్ఓసిని అందించారు.కోరుట్ల మండలం సంగే%శీ% గ్రామానికి చెందిన వి.మల్లేశం కు మంజూరైన 2 రెండు లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసినికోరుట్ల మండలం తిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన ఏ.నర్సు కు మంజూరైన ఒక లక్ష పదిహేను వేల రూపాయల విలువగల ఎల్ఓసి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందజేశారు.

# పెనగడపలో పర్యటించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 24 :**సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పెనగడప గ్రామమును సింగరేణి ప్రభావిత గ్రామంలో గుర్తించి రెమిడీయేషన్ ప్లాన్ అండ్ నేచురల్ కమ్యూనిటీ రిసోర్స్ అగ్మెంటేషన్ ప్లాన్ ఎం సి ఆర్ ఎ పి ) సి ఎస్ ఆర్ ఫండ్స్ తో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. మంగళవారం) ఎన్.బలరాం, ఐఆర్ఎస్, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పెనగడప గ్రామం నందు పర్యటించి సింగరేణి సంస్థ ద్వారా జరిగిన జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను (ప్రభుత్వ పాఠశాల సివిల్ మరమ్మత్తు పనులు ఫర్నిచర్, సిసి రోడ్లు రోడ్డు సైడ్ కాలువలు, రహదారుల వెంబడి సోలార్ లైట్లు, ఆర్.ఓ వాటర్ ప్లాంట్స్, చెత్త తీసుకొనుటకు వాహనాలను వివిధ హరితహారం ద్వారా మొక్కలు నాటిన పనులు) సంబంధిత అధికారులతో వెళ్లి సమీక్షించడం జరిగింది. ఈ అభివృద్ధి పనుల గురించి వెనగడప గ్రామ పంచాయతీరాజ్, ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులతో ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలను అభివృద్ధి పరచడంలో ఎప్పుడు ముం దుంటుందని అలాగే పర్యావరణాన్ని పరిరక్షించడం కూడా ముఖ్య బాధ్యతగా భావించి వివిధ రకాల మొక్కలను, ప్లాంటేషన్ కార్యక్ర మాలను నిర్వహిస్తుందని అన్నారు. తదుపరి పెనగడపలోని పార్క్ ను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇతర ప్రజా ప్రతినిధులు సింగరేణి అందిస్తున్న సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు అందుకు వారు సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలకు సంతృప్తి చెందుతున్నామని తెలియజేశారు.తదుపరి పెనగడప గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు మొక్కలు నాటుతూ స్థానికులను సింగరేణి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం తమ బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని, కనీసం ఇంటికి మూడు చెట్లు పెంచి వాటిని పరిరక్షించాలని,పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని మరొకసారి ఈ సందర్భంగా తెలియజేశారు.అనంతరం గ్రామస్తులు వారికి అవసరమైన వసతులు అయిన కమ్యూనిటీ హాల్, చెరువల పూడికలు తీయించడం,వెదురు ప్లాంటేషన్, లైబ్రరీ ఏర్పాటు, చెక్ డ్యామ్ నిర్మించడం, వైకుంఠధామం లో బోర్ వెల్స్ నిర్మించడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వంటి వసతులను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి తెలియజేయడం జరిగింది అందుకు వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఎన్.బలరాం, ఐఆర్ఎస్, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తో పాటు డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) డైరెక్టర్ (పా) జి. వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం (సిడిఎన్) ఎస్.కే. సుభాని, కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, జిఎం (ఎఫ్%డ%ఎ) ఎం. సుబ్బారావు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కే.రాములు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,ఎస్ఓ టు జిఎం జీవీ కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం.శ్రీ రమేష్, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట. సత్యనారాయణ, మేనేజర్ జికేఓసి ఎం.రామచంద్ర మురళి, జీకేఓసి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ వి.మధుకర్, ఐటీ మేనేజర్ కే.శేషశ్రీ, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా పెనగడప గ్రామ పంచాయతీ రాజ్ కార్యదర్శి ధరావత్ హనుమంతు, స్కూల్ హెడ్ మాస్టర్ చంద్రశేఖర్, అంబేద్కర్ నగర్ మాజీ సర్పంచ్ జగదాంబ, ఉప సర్పంచ్ సంతోష్, కొత్తగూడెం ఏరియాలోని అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం లోఘనంగా సైన్స్ ఫెయిర్.. ఆకట్టుకున్న పిల్లల ప్రాజెక్ట్ వర్క్స్




**కోరుట్ల , డిసెంబర్24:**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ నారా యణ ఎక్సలెంట్ స్కూల్లో విద్యా ర్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫేర్ లు దోహ ద పడతాయని సీనియర్ డాక్టర్ స్వీతి అనుప్ పేర్కొన్నారు. మంగ ళవారం శ్రీ నారాయణ స్కూల్లో ఇన్?స్పైర్, సైన్స్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను స్వీతి అనుఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, కొత్త విషయాలు నేర్చుకోవాలనే కుతూహలం పెరుగుతాయన్నారు. విద్యా ర్థులు కొత్త ఆవిష్కరణలు చేసిల టీచర్లు ప్రోత్సహించాలని సూచించారు ఈ సైన్స్ ఎగ్జిబి షన్లోని స్కూల్లో విద్యార్థులు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా స్వీతి అనుఫ్ కోరుట్ల పట్టణ చైర్మన్ అన్నం లావణ్య స్కూల్ టీచర్లు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 24 :**కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, తుళ్లూరి బ్రహ్మయ్య, కోనేరు చిన్ని, ఐఎన్టియుసి వైఎస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న మాట్లాడుతు సర్వమత సారాంశం ఒక్కటేనని మనుషులను ప్రేమించి, ఆదరించి ఆదుకోవడమేనన్నారు. సర్వమత సారాంశం ఒక్కటే అనే విధంగా క్రిస్టియన్ పాస్టర్ లతో పాటు, పలువురు పూజారులు, మౌలానాలతొ ప్రార్థన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసును స్తుతిస్తూ ప్రార్థనలు చేశారు. ఏసు బోధనలతో శాంతియుత జీవనం గడపాలని పాస్టర్లు సూచించారు. క్రైస్తవులకు బైబిలే భక్తి మార్గం చూపిస్తుందని, ప్రభువు చెప్పిన మాటలను పరిగణలోకి తీసుకుని ఆచరణలో పెట్టాలన్నారు. కులమతాలకు అతీతంగా



జరుపుకునే పండుగ క్రిస్మస్ అని ప్రజలందరికి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ భాగం హనుమంత్ రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కౌన్సిలర్లు తలుగు అనిల్, సత్యభామ, పరమేష్ యాదవ్, బాలిశెట్టి సుందర్ రాజ్, మసూద్, బాల పాసి, పూనెం శ్రీనివాస్, వజ్జా చందు, మైనారిటీ గౌస్, జానీభాయ్, జయప్రకాష్, వెంకట్ యాదవ్, పెనగడప నాగారాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు సత్యనారయణరెడ్డి, మతిన్, రాము, కుంచం వెంకట్, జయసూర్య, శ్రీకాంత్, శివ, సందీప్, కున్సోత్ కిషన్, బోదాసు కనకరాజు, అజ్మీరా మంగ్య, మహిళా నాయకురాళ్లు వాణిరెడ్డి, హైమావతి, రమాదేవి, రుక్మిణి, శాంతి, స్వాతి రెడ్డి, స్వప్నరెడ్డి, హేమారెడ్డి క్రిస్టియన్, మైనార్టీ, హిందు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 24 :**కొత్తగూడెం క్రైస్తవ కుటుంబాలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పేద ధనిక తరతమ్యంలోకుండా క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు చూపుని శాంతి, ప్రేమ మార్గాన్ని ఎంచుకొని సమాజంలో ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలిగితే సమాజంలో శాంతిని నెలకొ ల్పినవారమవుతామని, ప్రజా స్వామ్య భారత దేశంలో ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ మత సామరస్యాన్ని చాటాలని వారు కోరారు.

# ఈనెల 26,27 తేదీల్లో భద్రాచలం గిరిజన భవన్ నందు జరుగు జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం 50 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను జయప్రదం చేయండి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 24 :**భద్రాచలం ఐటిడిఏ పక్కన ఉన్నటువంటి గిరిజన భవన్ నందు జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం యొక్క 50వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మరియు ఆదివాసి సమస్యలు పాలసీల పై సెమినార్, మరియు సభ నిర్వహిస్తున్నట్లు జాతీయ ఆదివాసి సంఘాల జేఏసీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్ చందా లింగయ్య దొర స్పష్టం చేశారు. నేడు ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్నటువంటి లీగల్ సెల్ కార్యాలయంలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఆదివాసి సంఘాల ముఖ్య నేతలతో సమీక్ష చేశారు.ఈ యొక్క సమీక్షలో 26,27 తేదీన తెలంగాణ, ఆంధ్ర రెండు తెలుగు రాష్ట్రాల ప్రతినిధులతో సెమినార్ మరియు 27వ తారీఖున భారీ ఎత్తున గిరిజన భవన్ లో సభ నిర్వహిస్తున్నట్లు ఈ యొక్క సభకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ సీతక్క గారు మరియు తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలందరూ పాల్గొంటున్నారని ఈ యొక్క సెమినార్ ,సభకు ఆదివాసి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు సంఘ నాయకులు, కార్యకర్తలు ,ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని ఆదివాసీ సమస్యలపై,హక్కులపై భవిష్యత్తు కార్యాచరణకై సలహాలు సూచనలు ఇవ్వుటకు భద్రాచలం కదిలి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ యొక్క సమీక్ష సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, ఆదివాసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, ఆదివాసి అడ్వకేట్ పోరం రాష్ట్ర అధ్యక్షులు చీమల నరసింహారావు, గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా నరసింహారావు, ఆదివాసి విద్యార్థి సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఇర్పా ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ నాయకులు సోడే వీరేష్, తుర్రం మురళి,అడ్వకేట్స్ కొర్స నరేష్,కారం రమేష్, కొరస కృష్ణార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు

**న్యూఢిల్లీ,డిసెంబర్24:**ఎన్నికల పక్రియకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేయడాన్ని కాంగ్రెస్ తప్పుపట్టింది. దీన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రస్తుత చర్యల కారణంగా ఎన్నికల పక్రియ సమగ్రతకు భంగం కలుగుతుందని పిటిషన్లో పేర్కొంది. ఎన్నికల సంఘం ఇటీవల చేసిన సవరణలను సవాల్ చేస్తూ రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఎన్నికలకు సంబంధించిన రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. పోలింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను, వెబ్ కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు చెందిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను కేంద్ర న్యాయశాఖ సవరించింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. ఏకపక్షంగా ఎన్నికల పక్రియ నిబంధనల్లో మార్పులు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ తెలిపారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లను ఏకపక్షంగా తొలగించడం లేదా చేర్చడం వంటి చర్యలకు పాల్పడలేదని కేంద్ర ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు తెలిపింది. ఓటర్ల జాబితా తయారీలో పాదర్శకత, నిబంధనలు పాటించినట్లు పేర్కొంది. మహారాష్ట్రలో ఓటర్ల తొలగింపులో అవతవకలు జరగలేదన్న ఈసీ.. కాంగ్రెస్ ప్రతినిధుల భాగస్వామ్యంతో పాటు తగిన పక్రియను అనుసరించామని వెల్లడించింది. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిన తర్వాత.. ఎన్నికల తీరుపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎన్నికలు పారదర్శకంగా జరగలేదని ఆరోపించింది.

# అధికారుల్లారా బీ అలర్ట్ భూ రికార్డుల్లో తప్పులు చేస్తే ఉద్యోగం ఊస్ట్

**తెలంగాణ : డిసెంబర్ 24,**కఠిన నిబంధనలతో భూభారతి చట్టం తెస్తున్న సర్కార్అధికారులు క్రిమి నల్ కేసులు కూడా ఎదుర్కోవాల్సిందేఏ స్థాయి అధికారి అయినా చర్యలు తప్పవుగ్రామాల్లో మళ్లీ రెవెన్యూ వ్యవస్థ తెచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుత్వరలో 11 వేల మంది గ్రామస్థాయి అధికారుల నియామకం హైదరాబాద్, వెలుగు: భూరికార్డుల్లో అధికారులు తప్పులు చేస్తే వారి ఉద్యోగం ఊడనుంది. ఈ మేరకు కొత్తగా తేనున్న భూభారతి చట్టంలో ప్రభుత్వం కఠిన నిబంధనలు పెట్టింది. ఇటీవల అసెంబ్లీ, శాసనమండలిలో ఆమోదం పొందిన భూభారతి బిల్లును గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపింది. గవర్నర్ ఆమోదించిన తర్వాత అది చట్టంగా మారనుంది. కొందరు అధికారుల తీరుతో భూరికా ర్డుల్లో తప్పులు జరుగుతున్నాయి. లంచాలకు ఆశపడడం, ప్రభు త్వంలోని పెద్దల మాటలు వినడం, వాళ్ల బెదిరింపులకు లొంగడం, ఇతర కారణాలతో కొందరు అధికారులు భూరి కార్డులను సవరిస్తున్నారు. ఈ క్రమంలోనే భూవివాదాలు పెరు గుతున్నాయి.అయితే కొత్త భూభారతి చట్టంతో ఇలాంటి వాటికి పూర్తిగా చెక్?పడనుంది. రెవెన్యూ ఉద్యోగుల నుంచి కొంత




వ్యతిరేకత వస్తున్నప్పటికీ, ఈ విషయంలో ముందుకే వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూముల వివరాలను తప్పుగా నమోదు చేస్తే, సదరు అధికారులపై క్రిమినల్?కేసులు కూడా నమోదు చేయనుంది. ఏ అధికారి స్థాయిలో తప్పు జరిగితే ఆ అధికారిపైనే చర్యలు తీసుకోనుంది. ఒకవేళ అధికారులందరూ తప్పు చేసినట్టు నిర్ధారణ అయితే, వాళ్లందరిపై చర్యలు తీసుకోవడంతో పాటు సర్వీస్?నుంచి తొలగించనుంది. ఇందుకు ఐఏఎస్?ఆఫీసర్లు కూడా అతీతులు కాదని సెక్రటేరియెట్ వర్గాలు వెల్లడించాయి. గ్రామానికో అధికారి..వీఆర్వోలు అవినీతికి పాల్పడుతున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో వీఆర్వో వ్యవస్థను రద్దు చేసింది. అలాగే వీఆర్ఏ వ్యవస్థను కూడా తొలగించింది. వీఆర్వోలు, వీఆర్ఏలను ఇతర శాఖల్లో సర్దుబాటు చేసింది. అయితే ఇప్పుడు ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ వ్యవ స్థను పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రా మానికో అధికారిని నియమించనుంది. దాదాపు 11 వేల మం దిని గ్రామ స్థాయి అధికారులుగా తీసుకోనున్నట్టు తెలి సింది.గతంలో వీఆర్వోలు, వీఆర్ఏగా పని చేసినోళ్లను గ్రామ స్థాయి అధికారులుగా తీసుకోనుంది. ఇందుకు సంబంధించి సీసీ ఎల్ఏ, రెవెన్యూ ప్రిన్సిపల్?సెక్రటరీ నవీన్?మిట్టల్ ఇప్పటికే సర్క్యులర్ జారీ చేశారు. మొత్తం 11 వేల మందిలో సగం మందిని గతంలో వీఆర్వోలు, వీఆర్ఏగా పని చేసినోళ్లను తీసుకోవాలని.. మిగతా సగం మందిని డైరెక్ట్ రిక్రూట్ మెంట్ ద్వారా నియమించాలని సర్కార్ ఆలోచన చేస్తున్నది. దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనుంది.

## తొర్రెం వెంకటలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటాం

### సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 24,** ప్రతినిధిం రాజ లింగు.బెజ్జూర్ మండలం అందు గులగూడ గ్రామానికి చెందిన తొర్రెం పోశాలు - మధునబాయిల కుమార్తె వెంక టలక్ష్మి ఇటీ వలే పరమప దించారు మంగ ళవారం వెంకటలక్ష్మి పెద్దకర్మ కార్యక్రమానికి సిర్పూ ర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డిఎడ్ చదువుతున్న వెంకటలక్ష్మి మరణించడం దురదృష్ట కరమని, వెంకటలక్ష్మి కుటుంబానికి మేమంతా అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వంనుంచి రావాల్సిన నష్టపరిహారం రావడానికి కృషి చేస్తామని తెలిపారు.పరామర్శించిన వారిలో మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, మెస్రం రాజారాం, దహగామ్ పాపయ్య, సామల తిరుపతి, భిక్షపతి, ఉమ్మెర బాలకృష్ణ, మాజీ సర్పంచ్ అల్లూరి మోహన్, గూడ రాకేష్, కొప్పుల దిలీప్, అల్లూరి రామయ్య తదితరులు ఉన్నారు.

## రాజాం పేట చెక్ పోస్టు మురికి కాలువ మరమత్తులు చేయండి కాలనీ వాసుల ఆవేదన



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 24,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రాజంపేట్ -చెక్ పోస్ట్ కాలనీలో ఉప్పరి కిట్టమ్మ ఇంటి ముందు ఈ మధ్యలో నిర్మించిన మురికి- కాలువ( ఆర్ డబ్లు ఎస్ )సరియైన లెవల్ చేయనందున, రహదారికి సంబ oదం లేకుండా నిర్మించిన మురుగుకాలవ పాడైపోయి మురికినీరు రోడ్డుపైననే ఉంటున్నది. కావున వెంటనే పురపాలక అధికారులు/ గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి- వెంటనే ఈ యొక్క సమస్య పరిష్కారమునకు బాపన్న ఇంటి నుండి బోయిరే. బాబురావు ఇంటి వరకు (పాత ఎస్ బి ఏం, ఎటిఎం చివర)కొత్తగా రోడ్డు వేస్తూ మురికి కాలువ మంజూరు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.ఇట్టి విషయం పై కార్యదర్శి అనిల్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా సర్వే లో బిజీగా ఉన్నందున మరుమత్తులు చేయలేకపోతున్నాము,చౌక్ మురికి కాలువ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## మద్యం అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**విజయనగరం జిల్లా, మెంటాడ ,డిసెంబర్ 24,** మంగళవారం మండలంలో ని జయితి రోడ్డు మార్గమున మద్యమును అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని 122 మద్యం సీసాలతో పట్టుకున్నట్లు ఆంద్ర ఎస్సై సీతారాం అన్నారు. పోలీ సు లకు అందిన సమాచారం మేరకు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినమైన చర్యలు చేపడతామని హెచ్చరిక జారీ చేశారు. గ్రామాలలో సిబ్బందితో కూడి అనేక అవగాహన సద స్సులు నిర్వహిస్తున్నప్పటికీ ఇంకా కొంతమంది పెడచెవున పెడుతున్నారని, అటువంటి వారికి శిక్షలు తప్పవని గుర్తు చేశారు. యువత మద్యం తాగి వాహనం నడపి ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దని ఆయన కోరారు.

## బెంగుళూరుకు చెందిన 39 ఏళ్ల సాఫ్ట్వేర్ ఇంజనీర్ అధునాతన "డిజిటల్ అరెస్ట్" స్కామ్లో 18 రోజుల వ్యవధిలో రూ.11.8 కోట్లను మోసగించారు



**బెంగళూరు : డిసెంబర్ 24,**టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) అధికారిని అనుకరిస్తూ మోసగాడు బాధితురాలిని సంప్రదించాడు. బాధితురాలి ఆధార్తో అనుసంధానించబడిన సిమ్ కార్డ్ అక్రమ ప్రకటనలు మరియు సైబర్ వేధింపుల కోసం ఉపయోగించబడుతుందని కాల్ చేసిన వ్యక్తి పేర్కొన్నాడు, ముంబైలోని పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. అరెస్టుకు భయపడి 11.8 కోట్లను మోసగాళ్ల బ్యాంకు ఖాతాలకు పంపాడు.

## తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే తిరుపతి భక్తులకు జనవరి 5న టికెట్లు జారీ చేయనున్నట్లు టీటీడీ వెల్లడించింది



**ఆంధ్రప్రదేశ్ :డిసెంబర్ 24,:** తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే తిరుపతి భక్తులకు జనవరి 5న టికెట్లు జారీ చేయను న్నట్లు టీటీడీ వెల్లడించింది. ప్రతి నెలా మొదటి మంగళవారం తిరుపతి స్థానికులకు దర్శనం కల్పించనున్నట్లు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి 7న దర్శనం కోసం 5వ తేదీన తిరుపతి మహతి ఆడిటోరియం, తిరుమల బాలాజీ నగర్ లోని కమ్యూనిటీ హాల్లో దర్శన టోకెన్లు జారీ చేయనుంది.

## పుష్ప2 విషాదం.. ప్రధాన నిందితుడు అరెస్ట్



**హైదరాబాద్: డిసెంబర్ 24,** :సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అల్లు అర్జున్ బౌన్సర్ ఆంటో నీని అదుపులోకితీసుకున్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలా టకుఆంటోనీనే ప్రధాన కారణమని పోలీసులు గుర్తించారు. అల్లు అర్జున్ బౌన్సర్లకు ఆం టోనీ ఆర్గనైజర్గా పనిచేస్తున్నారు. ఇప్ప టికే చిక్కడపల్లిపోలీస్ స్టేషన్లో అల్లు అర్జున్ను రెం డున్నర గంటలపాటు పోలీసులు విచారించారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీ నియామకం

**కొమరం భీమ్ : డిసెంబర్ 24,** :సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కమిటీని రాష్ట్ర కమిటీ సూచన మేరకు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ నియమించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ నూతనంగా నియామకమైన ప్రతి ఒక్కరు చట్టబద్ధంగా, సొసైటీ నియమ నిబంధనలు అనుసరిస్తూ ఆర్టిఐ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సహ చట్టంపై గ్రామస్థాయి వరకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు. పారదర్శకత, జవాబుదారీతనం కొరకే సహ చట్టం ఉందన్నారు. సహ చట్టం అమలు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని తెలిపారు.




జిల్లా నూతన కమిటీ వివరాలు అధ్యక్షులు: మహమ్మద్ కబీర్, ఉపాధ్యక్షులు: జాడి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి: వంగారి ప్రవీణ్, సహాయ కార్యదర్శి: లింగయ్య, కోశాధికారి: ఖుర్షీద్ హుస్సేన్, జిల్లా కమిటీ సభ్యులు: గజ్జల తిరుపతి, కిరణ్, జిల్లా లీగల్ అడ్వైజర్: గజెల్లి సంతోష్, జిల్లా ముఖ్య సలహాదారులు: రామ్టెంకి కృష్ణ, జిల్లా ఆర్గనైజర్: గోగర్ల రాజేష్, జిల్లా మీడియా కన్వీనర్: నామని రాజలింగు, జిల్లా ప్రచార కార్యదర్శి: దుర్గం శ్రీనివాస్, యూత్ స్టూడెంట్ కన్వీనర్: బి కిరణ్ కుమార్ నియోజకవర్గ ఇన్చార్జ్ లుఆసిఫాబాద్: రవిదాస్ సిర్పూర్ కాగజ్నగర్: మాదాసు నగేష్లను నియమించినట్లు సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ తెలిపారు.

## చాక్ పీస్ పై క్రిస్మస్ బొమ్మలు



**ఓదెల : డిసెంబర్ 24** :ఓదెల మండలం లోని మడక గ్రామానికి చెందిన చిత్రకళా ఉపాధ్యాయుడు సూక్ష్మ కళాకారుడు ఆడెపు రజనీకాంత్ క్రిస్ మస్ పండుగను పురస్కరించుకునిచాకుపీస్ 3 సెంటీమీటర్ల ఎత్తు, 3 సెంటీమీటర్ల వెడల్పున్న ఏసుక్రి స్తును మరియు 2 మిల్లిమీటర్ల ఎత్తు 2 మిల్లీ మీటర్ల వెడల్పున్న'హ్యాపి క్రిస్మస్ అనే ఆంగ్ల లక్షరాలను సుమారు 3 గంటల పాటు శ్రమించి తయారు చేశాడు.అదేవిధంగా ఒక సెంటీమీటర్ ఎత్తు, ఒక సెంటీమీటర్ వెడల్పున్న (క్రిస్మస్ స్టార్ ను, పిల్లలకు బహుమతులు తీసుకు వచ్చే శాంటాక్లాజ్ ను 3.5మరియు 3.7 ఎత్తు, 0.8 సెంటీ మీటర్ల వెడల్పుతో 36 క్రిస్మస్ ట్రీలను సుమారు 4 గంటల పాటు శ్రమించి గుండు పిన్ను సహాయంతో చాక్ పీస్ ల పై చిత్రీకరించాడు. పలువురు అభినందించారు.

## కోర్ట్ లో ఈ సేవ కేద్రం ప్రారంభం



**జోగులాంబ గద్వాల అలంపూర్ :డిసెంబర్ 24** : జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మంగళవారం ఈ సేవా కేద్రాన్ని తెలంగాణ హై కోర్ట్ జహాన్ ప్రధాన న్యాయమూర్తి వేర్చువాల్గా ప్రారంబించారు . ఈ సందర్భంగా అలంపూర్లోని కేద్రాన్నీ స్థానిక న్యాయ మూర్తి మిథున్ తేజ రిబ్బన్ కత్తిరించి టెంకాయ కొట్టి పూజలు చేసి ప్రారంబించారు . ఈ సేవా కేద్రం నుండి ప్రస్తుతం కోర్టు ద్వారా పొందుతున్న సేవలు మరింత వేగవంతంగా పొందటానికి అవకాశం ఉంటుందని అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ తెలిపారు . ప్రారంభోత్సవం కార్యక్రమంలో నాయక్ మూర్తి మాట్లాడుతూ కక్షిదారులు నేరుగా సేవ కేంద్రానికి వచ్చి వారి కేసు వివరాలను తెలుసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు కక్షిదారులు కోర్టుసిబ్బంది పాల్గొన్నారు

## నేడు సూర్యుడి సమీపానికి 'నాసా' పార్కర్



**డిసెంబర్ 24** సూర్యుడికి అత్యంత సమీపానికి వెళ్లినస్పేస్ క్రాఫ్ట్ 'నాసా' పార్కర్ సోలార్ ప్రోబ్ రికార్డు సృష్టించ బోతోంది. సూర్య గోళంపై పరి శోధనల కోసం అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 2018లో అంతరిక్ష నౌకను ప్రయోగించింది. అప్పటి నుంచి సూర్యుడి దిశగా సుదీర్ఘ ప్రయాణం సాగిస్తూనే ఉంది. మంగళవారం ఇది సూర్యుడికి అత్యంత సమీపంలోకి వెళ్లనుంది. అంటే భాస్కరుడి ఉపరితలం నుంచి 3.8మిలియన్ మైళ్ల(6 మిలియన్ కిలోమీటర్లు) దూరానికి చేరుకుంటుంది.

## జిల్లా ఎస్పీ చేతుల మీదుగా గుడ్ వర్క్ సర్టిఫికెట్ పొందిన ఆంద్ర ఎస్సై



**విజయనగరం జిల్లా: మెంటాడ మండలం, డిసెంబర్ 24,:** నేషనల్ లోకదాలత్ కార్యక్రమంలో గజపతినగరం సర్కిల్ పరిధిలో ఆంద్ర పోలీస్ స్టేషన్ కు సంబంధించి రాజీ పడదగ్గ కేసులను జిల్లాలోనే అత్యధికంగా గజపతినగరం సర్కిల్ నుండి సమస్యల పరిష్కరణకై కృషి చేసిన ఆంద్ర ఎస్సై సీతారాం ను జిల్లా ఎస్పీ వకీల్ జిందాల్ అభినందిస్తూ అభినందన సర్టిఫికెట్ బహుకరించారు. రాజీపడతగిన వివిధ రకాల కేసులను మండలంలో లోక్ అదాలత్ ద్వారా సత్కార పరిష్కారం కలిగిన అనేకమంది అర్జిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పలు వరి కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి అధిక దోపిడి

**నిబంధనలకు వ్యతిరేకంగా రైతుల నుండి అధిక దోపిడి చేసే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి-చెన్నారావుపేట మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్**



**చెన్నారావుపేట: 24 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మం డలంలోని పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దళారులు రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన వరి ధాన్యం కొనుగోలు విషయంలో దోపిడీ చేస్తున్నారని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్ మంగళవారం ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాటా డుతూ: మండలంలోని పలు పరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కింటాకు 6కిలోల చొప్పున రైతుల నుండి దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతులు పకృతి సహకరించక పంట దిగుబడిని కోల్పోయారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉండాలని సన్న వడ్లకు బోనస్ 500 రూపాయలు కలిపి అందిస్తుందని తెలిపారు.కొనుగోలు విషయంలో రైతుల నుండి తాలు, తేమ పేరుతో ఇలా బస్తాకు మూడు కిలోల చొప్పున విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్న కొనుగోలుదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దేశానికి వెన్నెముక అనబడే రైతుకు ప్రభుత్వం మరియు అధికారులు న్యాయం చేయాలని కోరారు.

## హైటెక్ సిటీకి ఏడాది పొడవునా పోటెత్తిన పర్యాటకులు..!

**హైదరాబాద్ :**ఒడిశాలోని పూరీ, ఉత్తరప్రదేశ్ లోని వారణాసి, ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలు.. గత ఏడాది కాలంలో భక్తులు, సందర్శకులు, ఆధ్యాత్మిక వాదులు అత్యధికంగా సందర్శించిన కేంద్రాలుగా పూరీ, వారణాసి, హరిద్వార్ నిలిచాయి. ఇక తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగర సందర్శనకు అత్యధిక బుకింగ్స్ నమోదయ్యాయని ఓయో 'ట్రావెలోపెడియా-2024' నివేదిక వెల్లడించింది. హైటెక్ సిటీగా హైదరాబాద్ సందర్శనకు ఏడాది పొడవునా ప్రయాణ బుకింగ్స్ నమోదయ్యాయి.'ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ఇండియా



కొనసాగుతున్నది. భక్తుల సందర్శనలో పూరీ, వారణాసి, హరిద్వార్ ప్రధాన నగరా లుగా నిలిచాయి. ఆధ్యాత్మిక నగరాల వైపు భక్తులు, యాత్రికులు మళ్లుతున్నారు. డియోఘర్, పలని, గోవర్ధన్ వంటి పర్యాటక కేంద్రాలకు గణనీయ స్థాయిలోనే పర్యాటకులు పెరిగిపోయాయని ఓయో తన నివేదికలో తెలిపింది. హైదరాబాద్తోపాటు బెంగళూరు, ఢిల్లీ, కోల్ కతా నగరాలు ప్రయాణ బుకింగ్స్లో టాప్ ప్లేసెస్ సంపాదించుకున్నాయి. ఇక దేశంలోనే అత్యంత పాపులర్.. పర్యాటక రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచింది. మహారాష్ట్ర నుంచి యూపీకి అత్యధిక పర్యాటకులు వచ్చారు. తర్వాతి స్థానాల్లో తెలంగాణ, కర్ణాటక నిలిచాయి.పాట్నా, రాజమండ్రి, హుబ్లీ వంటి చిన్న పట్టణాలకు వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. వార్షిక ప్రాతిపదికన 48 శాతం ఆయా నగరాలు, పట్టణాలకు పర్యాటకులు పెరుగుతున్నారు. ఖాళీ సమయంలో ప్రజల సందర్శనతో రాజస్థాన్ రాజధాని జైపూర్ టాప్ టూరిస్ట్ మ్యాగ్నెట్గా నిలిచింది. ప్రయాణికులకు ఎంతో ఇష్టమైన పర్యాటక కేంద్రాలుగా గోవా, పుదుచ్చేరి, మైసూర్ నిలిచాయి. గతంతో పోలిస్తే ముంబైకి వచ్చే సందర్శకుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. జూలై చివరి వారంలో బుకింగ్స్ భారీగా పెరిగాయి. క్విక్ గెటవేస్, లాంగ్ స్టేస్కు గిరాకీ పెరుగుతోంది.

# ఘనంగా మిట్ట పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వికారాబాద్ డిసెంబర్ 25 పరిగి:** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, వేడుకలు ఘనంగా నిర్వహించిన పరిగి నియోజకవర్గం బిజెపి నాయకులు, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీ లొంక ఆంజనేయస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరిగి పట్టణంలోని బాలికల అనాధాశ్రమాలలో విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు బట్టల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గం బిజెపి నాయకులు పెంటయ్య గుప్తా, బిజెపి పార్టీ యువ నాయకులు, హాస్టల్ సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలుకు ఎంపికైన పొన్న వైష్ణవి



**జనగామ జిల్లా డిసెంబర్ 24 (స్టేషన్ ఘనపూర్ )** ఈ నెల 26వ తేదినుండి 29 వరకు ముంబైలో జరిగే జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలోతెలంగాణ రాష్ట్రం నుండి జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ కు చెందిన పొన్న వైష్ణవి పాల్గొననుంది బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వీవీ రమణ తెలిపారు, పొన్న వైష్ణవి ఖాజీపేట లోని మెలుగా పాఠశాలలో పదవ తరగతి చదుతుంది, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ తదితరులు శుభాకాంక్షలు తెలియచేశారు

# మనువాద ఆధిపత్య భావజాలాన్ని ఎదురించి పోరాడిన ధీరుడు పెరియార్



**కూకట్ పల్లి (మేడ్చల్ డిస్టిక్)**కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ లో తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టి పి వై ఆర్) అధ్వర్యంలో ఇ.వి రామస్వామి పెరియార్ 51వ వర్ధంతిని ఘనంగా జరిపారు. సంఘం ముఖ్య సలహాదారులు జగన్ పూలమాల వేసి ఘనా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అప్పటి మనువాద ఆధిపత్య భావజాల%శీ%తో 19వ శతాబ్దంలో కిందిస్థాయి కులాల పై అణిచివేతలు అసమానతలు అన్నీఇన్నీ కావని మనుషులను అసమాన విలువలతో వర్గీకరించి వారిని ఊరికి దూరంగా ఉంచేవారు. ఫలానా విధంగానే నడుచుకోవాలని ప్రజలకు ఆంక్షలు విధించేవారు. ఇలాంటి సంఘటనలను చూసి చలించిన పెరియార్ అణిచివేతకు గురవుతున్న ప్రజలను చేరదీసి వారికి అవగాహణ కల్పించి తన ఉపన్యాసాలతో ఉత్సహపరుస్తు మనువాద సిద్ధాంతం పై రాజీలేని పోరాటం చేసి మనిషిని మనిషి గౌరవించుకొనే గొప్ప సమాజాన్ని నిర్మించిన సంఘసంస్కర్త అని కొనియాడారు. టి పి వై ఆర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింగ్ రావు (చిట్టి) మాట్లాడుతూ నేటి యువత పెరియార్ నీ ఆదర్శంగా తీసుకోవాలని అసమానతలు అణచివేతలేని సమసమాజన్ని నిర్మించడమే పెరియార్ కీ ఇచ్చే అసలైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్ బాలానగర్ మండల కార్యదర్శి మల్లేష్ నాయకులు మోహన్ బాబూ, సాయి కుమార్ తదతరులు పాల్గోన్నారు..

# నాగర్ కర్నూల్ లో ఘనంగా ప్రారంభం అయిన క్యాంపా క్రికెట్ టోర్నమెంట్





**నాగర్ కర్నూల్** లో ఘనంగా ప్రారంభం అయిన క్యాంపా క్రికెట్ టోర్నమెంట్
తేదీ:24/12/2024 నేడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్స్ లో వైభవంగా మూడు రోజుల పాటు నిర్వహించే క్రికెట్ పోటీలు ప్రారంభం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా డిఎస్పి బుర్రి శ్రీనివాస్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని క్రీడల వల్ల మానసిక మరియు శారీరక దృఢత్వం పెరుగుతుందని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులకు ఇలాంటి క్రీడలు చాలా అవసరమని ఈ క్రీడలు నిర్వహించిన రిలయన్స్ క్యాంపా ప్రతినిధులను ఆయన అభినందించారు.రేపటి మ్యాచ్ లో పోలీస్ టీమ్ కూడా ఆడుతుందని మరియు యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎన్.ఎస్. కె. డి ఏజెన్సీ అధినేత నవీన్ హౌదేకర్ రిలయన్స్ క్యాంపా ప్రతినిధులు జే డి నరేష్, ప్రియదర్శిని , పట్టణ సీఐ కనకయ్య మరియు ఎస్ ఐ గోవర్ధన్ పాల్గొన్నారు. క్రికెట్ మ్యాచ్ నిర్వాహకులు ఎం డి ఖాజా, పెద్ది సతీష్, సురేష్ , హౌదేకర్ రాఘవ, భవాని ప్రసాద్,కామెంటేటర్ సచిన్ మరియు పెద్దయెత్తున క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చైన్ స్నాచర్ దొంగలను

# రిమాండ్ కు తరలించిన పోలీసులు

**- చాకచక్యంగా కేసును చేదించిన పోలీసులను అభినందించిన**

**- వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి**



**వికారాబాద్ డిసెంబర్ 25 :** ఒంటరి మహిళలే టార్గెట్ గా ప్లాన్ చేసుకొని మరి చైన్ స్నాచింగ్ కు పాల్పడేవాడు పరపోటున ఎవరికైనా దొరికితే తప్పించుకునేందుకు పెప్పర్ స్ప్రే..తో లేదా కిలాడి చైన్ స్నాచారు దొంగ పై కర్ణాటకతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కేసులు నమోదయ్యాయి. ఈ అంతర్ రాష్ట్ర దొంగతో పాటు సహాయకుడుగా ఉంటున్న మైనర్ బాలున్ని వికారాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం నాడు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఈనెల 22న వికారాబాద్ పట్టణంతో పాటు జిల్లాలోని బొంరాస్ పేట్ మండల కేంద్రంలో మహిళల నుంచి చైన్ స్నాచింగ్ పాల్పడ్డారు.అదేరోజు కుల్కచర్ల, మండల కేంద్రంలో సైతం చైన్ స్నానింగ్కు ప్రయత్నించడంతో వెంటనే వారు కుల్కచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు రెండు రోజుల్లోనే 3 కేసులు నమోదు కావడంతో పోలీసులు చాలెంజ్గా తీసుకుని ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ముమ్మరం చేశారు. సాంకేతిక ఆధారాలు, సీసీపుటేజీల ఆధారంగా చోరీలకు పాల్పడింది కర్ణాటక రాష్ట్రంకు చెందిన ఎండీ జావిద్, అతనితోపాటున ఓ మైనర్ బాలుడిని గుర్తించి పక్కా సమాచారంతో బీధర్ జిల్లా, హుంనాబాద్ తాలూకా లోని తేజస్ లాడ్జ్ వద్ద వికారాబాద్ సిసిఎస్ పోలీస్ అధికారులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

**- ఆ సమయంలోనే చోరీలకు ప్లాన్**

నిందితుడు జావిద్ చోరీలు చేసేందుకు ప్రత్యేక మైన శైలిని అవలంభిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తనతో పరిచయం ఉన్న ఆరిఫ్, మేరాజ్, అర్షాద్, రశీద్ పటేల్, అఫ్రోజ్, వజీద్, సమీర్, రవూఫ్, అర్బస్ లలో ఎవరినైనా ఒకరిని తోడుగా తీసుకొని వచ్చి నేరాలకు పాల్పడుతున్నట్టు తెలిపారు. ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్నా మహిళలు, ఆరుబయట కూర్చున్న మహిళలను, కిరాణా కొట్టులలో ఉన్న మహిళలనే లక్ష్యంగా చేసుకుంటారు. వీరిలో ఒక నేరస్తుడు బైక్ నడిపిస్తాడు ఇంకొక నేరస్తుడు వెనకాల కూర్చొని మహిళల మెడలో ఉన్న బంగారం గొలుసులను స్నాచింగ్ చేసుకొని పారిపోతారు.ఎవరైనా వారిని ఎదిరిస్తే వారి కళ్ళలో పెప్పర్ స్ప్రే కొట్టి, వేట కొడవలితో బయపెట్టి పారిపోతారు. ఇట్టి నేరస్తులు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకే దొంగతనాలకు పాల్పడుతారు. ఆదివారం రోజున ఎలాంటి నేరాలకు పాల్పడరు.

**- ఇలా తప్పించుకుంటారు.**

నేరస్థులు నేరాలకు పాల్పడిన తర్వాత చాలా చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటారు.ఎన్ని నేరాలకు పాల్పడి కూడా కేవలం రెండు సార్లు (ఇది రెండవ సారి ) మాత్రమే పోలీసులకు చిక్కినారు. నేరస్తుడు నేరం చేసిన వెంటనే పోలీసులకు చిక్కకుండా వెంటనే తాము వాడిన బైక్ యొక్క నెంబర్ ప్లేట్, వేసుకున్న బట్టలను మార్చేస్తారు. టెక్నికల్ గా కూడా పోలీస్ లకు చిక్కకుండా నిందితులు ఎప్పటికప్పుడు తన సెల్ ఫోన్ లు, సిమ్ కార్డ్స్ మార్చుకుంటూ, తమ సెల్ ఫోన్ నుండి ఎవరికి కూడా డైరెక్ట్ గా కాల్స్ చేయకుండా జాగ్రత్తపడుతారు. దారిన పోయే అమాయకులతో మంచిగా మాట్లాడుతూ వారి మొబైల్ ఫోన్ తీసుకొని వారి ఫోన్ నెంబర్ తో నేరస్థులు తమ సెల్ ఫోన్ లో వాట్సాప్ ఏర్పాటు చేసుకొని వాడుతారు.తమ సెల్ ఫోన్ లోని ఇంటర్నెట్ తో కాకుండా తమ ఇతర మొబైల్ లోని హాట్ స్పాట్ తో వీళ్ళు ఇంటర్నెట్ కనెక్ట్ చేసుకొని వాడుతారు. మరియు నేరాలు చేయడానికి వచ్చే ముందు 100 కిలోమీటర్స్ దూరంగా ఉన్నప్పుడే తమ సెల్ ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసుకొని వచ్చి, నేరం చేసిన తర్వాత తిరిగి 100 కిలోమీటర్స్ దూరం వెళ్ళిపోయి తమ సెల్ ఫోన్ లను నేరస్థులు స్విచ్ ఆన్ చేసుకుంటారు.

**- ఆబరణాల రికవరీ, కత్తి స్వాదీనం**

వికారాబాద్ పిఎస్ లో నమోదు అయిన కేసులలో 2.5 తులాల గోల్డ్ చైన్, సదాశివపేట్ పిఎస్ పరిధిలోని కేసులో 4 తులాల గోల్డ్ చైన్, జహీరాబాద్ పోలీస్ స్టేషన్ కేసులోని 3.5 తులాల గోల్డ్ చైన్ లను మొత్తం సుమారు రూ. 7,80,000ల విలువైన 10 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. నేరస్తుల నుండి రెండు పెప్పర్ స్ప్రేలు, వేటకొడవలిలను కూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది. పై కేసులను ఛేదించిన పోలీసు అధికారులు సిసిఎస్ ఇన్స్పెక్టర్లు బలవంతయ్య, అన్వర్ పాషా,చెన్నయ్య గౌడ్, జయవర్ధన్, శివకుమార్, పీసీఎస్ క్రిష్ణ రెడ్డి, రాఘవేంధర్ రెడ్డి, అంజప్ప, రామకృష్ణలను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అభినందించారు. వారికి రివార్డ్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# బాలాజీ ఆసుపత్రిలో డాక్టర్ నిర్లక్ష్యం ఓ పాప పరిస్థితి విషమం

**- ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన**

**- పుట్టగొడుగుల అర్హత లేని ప్రైవేట్ ఆసుపత్రులు**

**- ఎంబిబిఎస్ బోర్డులతో వైద్యం చేస్తున్న - ఆర్ఎంపీ డాక్టర్**

**- ముడుపుల ముసుగులో - జిల్లా వైద్య అధికారులు**




**వికారాబాద్ డిసెంబర్ 25 పరిగి :** శ్రీ బాలాజీ ఆస్పత్రి లో డాక్టర్ నిర్లక్ష్యానికి ఐదు సంవత్సరాల పాప ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుంది.వికారాబాద్ జిల్లా దోమ మండలం దిర్సంపల్లి గ్రామానికి చెందిన భీమయ్య,మహేశ్వరి దంపతులకు ఒక పాప ఒక బాబు ఇద్దరి పిల్లలు ఉన్నారు.వీరిలో వారి పాప గత ఎనిమిది నెలల క్రితం అనారోగ్యానికి గురవడంతో పరిగి పట్టణంలోని బాలాజీ ఆసుపత్రిలో చికిత్స చేయించారు తీవ్ర అస్వస్థతకు గురైన ఆ పాపకి ఎలాంటి వైద్య పరీక్షలు నిర్వహించకుండా 8 నెలల నుండి వైద్యం అందించారు. ఎంతకి తగ్గకపోవడంతో ఆస్పత్రికి వెళ్లినప్పుడల్లా మా పాపకు వైద్య పరీక్షలు నిర్వహించాలంటూ పదే పదే డాక్టర్,కు చెప్పినప్పటికీ వినకుండా ఏం క్షాదండి చికిత్స చేస్తున్నాను కదా వేలకు వేలు డబ్బులు తీసుకొని 15 రోజులకు సరిపడా మందులు ఇచ్చి పంపించేవాడు అంటూ దంపతులిద్దరూ తెలిపారు.8 నెలలు గడిచిన ఎంతకీ ఆరోగ్యం కుదుటపడకపోవడమే కాకుండా ఆ పాప కాళ్లు చేతులు ముఖము పై వాపు రావడంతో భయాందోళనకు గురైన వారి పాపని ఆసుపత్రికి తీసుకువెళ్లి మీరు అందించే వైద్యానికి మా పాప కాళ్లు చేతులు ముఖం పై వాపు వచ్చింది. లక్షల్లో డబ్బులు ఖర్చు పెట్టించారు.ఆస్పత్రికి వచ్చినప్పుడల్లా వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పినప్పటికీ మీరు పట్టించుకోకుండా 8 నెలలుగా మీరు వైద్యం అందిస్తున్నప్పటికీ మా పాప ఆరోగ్యం కుదుటపడుతంలేదని డాక్టర్ ని నిలదీయడంతో అప్పుడు డాక్టర్ స్పందించి టెస్టులు చేయించండి అని డాక్టర్ చెప్పడంతో తల్లిదండ్రులు స్కానింగ్ సెంటర్ కి వెళ్లి పాపకు వివిధ రకాల టెస్టులు చేయించి రిపోర్ట్స్ డాక్టర్ కి చూపించగా పాప హార్ట్ లో 4 హోల్స్ పడ్డాయి వెంటనే మెరుగైన వైద్యం అందించాలి.సంబంధిత ఆసుపత్రికి తీసుకువెళ్లాలని వారికి చెప్పడంతో వెంటనే హైదరాబాద్ నగరంలోని రెయిన్ బో ప్రయివేట్ ఆసుపత్రి,కి తరలించారు.వారం రోజులు పాటు ఆసుపత్రిలో పెట్టుకొని వైద్యం అందిస్తూ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు గత మూడు నెలల క్రితం గనుక మా ఆసుపత్రికి తీసుకువచ్చి ఉంటే పాప కు చికిత్స అందించే వాళ్ళమంటూ...కొన్ని రోజులకు సరిపడా మందులిచ్చి పాపని డిస్చార్జ్ చేయడంతో ఏం చేయలేని పరిస్థితిలో పాపని ఇంటికి తీసుకువచ్చి మందులు వాడుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.ఇప్పుడు మా పాప పరిస్థితి తీవ్ర విషమంగా ఉంది.రోజు ప్రాణాలతో పోరాడుతూ జీవిస్తుందంటూ తల్లిదండ్రులు అరుణ విలపించారు.పాపని ఆ పరిస్థితిలో చూడలేక పరిగి బాలాజీ ఆసుపత్రికి వచ్చి నీ నిర్లక్ష్యం వల్లే మా పాప చావు బ్రతుకులో ఉంది.మేము అడిగినప్పుడే టెస్టులు చేయించి ఉంటే మా పాప బ్రతికేది అంటూ డాక్టర్ ను నిలదీయడంతో నా తప్పేమీ లేదు పాపకు ఆ సమస్య ఎప్పటి నుండో ఉంది దానికి నేనేం చేస్తా అని డాక్టరు మొండిగా వ్యవహరించడంతో ఆగ్రహానికి గురైన కుటుంబ సభ్యులు ఆసుపత్రి సిబ్బందిపై వాగ్వావాదానికి దిగారు.దీంతో రెండు గంటలపాటు ఆస్పత్రి ముందు గందరగోళం నెలకొంది.

**- పరిగి లో ఇలాంటి ఘటనలు చాలానే ఉన్నాయి**

ఇలాంటి ఘటనలు ఒక్క బాలాజీ ఆస్పత్రి లోనే కాదు నాలుగు మండలాలకు కూడలిగా వికారాబాద్ జిల్లా కేంద్రనికి సమీపంలో గల పరిగి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రవేట్ హాస్పి టల్స్ ఉన్నాయి. మారుమూల గ్రామ ప్రాంతాల నుంచి చికిత్స నిమిత్తం హాస్పిటల్కు వచ్చే పేదలకు వైద్యం పేరుతో వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.పట్టణంలో ప్రయివేట్ ఆసుపత్రుల పరిస్థితి ఎలా ఉందంటే, ఎవరు చనిపోయిన డోంట్ కేర్.. డబ్బులు ఉంటే చాలు కిమ్ అనకుండా లోలోపల ముట్ట చెప్పి 4 రోజులు ఆస్పత్రి బందు చేసి, అనంతరం మళ్లీ డాక్టర్ల నేమ్ బోర్డు మార్చేసి తెరుచుకొని నడపొచ్చనే ధీమాలో ఉన్నారు.

**- అర్హత లేకున్నా ప్రవేట్ ఆసుపత్రుల నిర్వహణ**

పుట్టగొడుగుల్లా వెలసిన ప్రైవేట్ ఆస్పత్రులు..పట్టణ కేంద్రలలో మారుమూల గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న లంచాలు అలవాటు పడి ప్రైవేట్ ఆస్పత్రులపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దృష్టి సారించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. సరైన ప్రమాణాలు పాటించని హాస్పిటల్ లో వైద్యం 3 సూదులు,6 గోలీలుగా వర్థిల్లుతోంది. డాక్టర్లు లేక నర్సింగ్ సిబ్బంది లేకపోయినా కేవలం డాక్టర్ సర్టిఫికెట్లు మాత్రమే చూపించి ప్రైవేట్ ఆస్పత్రులు నిర్వహించేందుకు అనుమతులు పొందుతున్నారని ఆరోపణలున్నాయి. కనీస వసతులు లేని ఆసుపత్రుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎంపీలకు, పిఎంపీలకు అంబులెన్స్ డ్రైవర్లకు కమిషన్ల ఎర చూపించి పేషెంట్లను తమ ఆసుపత్రులకు రప్పించుకుంటూ ఇష్టం వచ్చిన రీతిలో వైద్యం చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే విమర్శలు అధికమయ్యాయి. ఆసుపత్రులతో పాటు రక్త పరీక్షలు, ఎక్స్ రే క్లినిక్ లు యదేచ్చగా వారికి నచ్చిన ధరలలో కొనసాగిస్తున్నారు. ఆర్ఎంపీలు సైతం పెద్ద పెద్ద ఆస్పత్రులను ఏర్పాటు చేసుకొని అన్ని రోగాలకు చికిత్సలు నిర్వహిస్తున్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిద్రమత్తును వీడడం లేదని గ్రామీణ ప్రాంతాల ప్రజలతో పాటు మునిసిపాలిటీ ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

**- ఆర్ఎంపీలు సైతం ఎంబిబిఎస్ బోర్డులు**

ఎంబిబిఎస్ బోర్డులు పెట్టుకొని పూర్తిస్థాయిలో వైద్యులకు పరిజ్ఞానం లేకపోగా, ల్యాబ్ టెక్నీషియల్ గా గుర్తింపు లేని వ్యక్తులను నియమించుకొని వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఏ పరీక్షకు ఎంత ఫీజు వసూలు చేయాలి? ఏ చికిత్సకు ఎంత డబ్బు చెల్లించాలి? అనే బోర్డులను ప్రదర్శించాల్సి ఉన్నా ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య చికిత్స కోసం దేనికి ఎంత చెల్లించాలి అనే సూచిక బోర్డులు లేకపోవడంతో గ్రామీణ నిరక్ష రాస్యులైన పేద ప్రజలను దొరికిన కాడికి దోచుకుంటున్నారు. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న డయాగ్నస్టిక్స్, ఫిజియోథెరపీ, ల్యాబు లు ఫీజుల విషయంలో కూడా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కానింగ్ సెంటర్లు నడవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలోని వైద్యు లు కొంతమంది డబ్బే ప్రధాన ఎజెండాగా గర్భిణీలకు అబార్షన్లు చేస్తూ పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు.ఇంత జరుగుతున్నా లంచాలకు అలవాటు పడ్డ సంబంధిత ఉన్నతాధికారులు ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి ఆసుపత్రులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

## సిఎం రేవంత్కు బిజెఎల్పి నేత లేఖ

**హైదరాబాద్,డిసెంబర్24:**తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని.. కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. గత సంవత్సరం ఆగష్టు సెప్టెంబర్ నెలలో సమ్మెకు దిగారు. అప్పటి టీపీసీసీ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్న తమరు వారికి సంఘీభావం తెలిపి.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్నా వారి సమస్యలను అటకెక్కించారని లేఖలో ప్రస్తావించారు. ఎన్నికలకు ముందు అలవికాని ఎన్నో హామీలిచ్చి ఇప్పుడు గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తున్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చక పోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఏ ఒక్క హామీని సరిగా నెరవేర్చకపోగా ప్రజా పాలన విజయోత్సవాల పేరిట, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని మహేశ్వర్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.సమగ్ర శిక్షా ఉద్యోగుల పై న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాల్సిందిగా డిమాండ్

# కాశ్మీర్లో ఘోర ప్రమాదం

## లోయలో పడ్డ ఆర్మీవాహనం - ఐదుగురు జవాన్ల మృతి

**శ్రీనగర్,డిసెంబర్24**జమ్మూకాశ్మీర్లో ఘోర విషాదం చోటుచేసుకుంది. 300 అడుగుల లోయలో ఆర్మీ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 5 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న జమ్మూకాశ్మీర్ పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు.మంగళవారం జమ్మూ కాశ్మీర్లోని పూంచ్లో ఆర్మీ ట్రక్కు రోడ్డుపై వెళ్తుండగా హఠాత్తుగా అదుపు తప్పి 300 అడుగుల లోయలో పడిపోయినట్లుగా సమాచారం. ఘటనాస్థలిలో ఐదుగురు సైనికులు మరణించగా, పలువురు గాయపడినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని బనోయికి ఆర్మీ వాహనం వెళ్తుండగా ఘరోవా ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. ప్రమాదంలో చనిపోయిన మృతులకు ఇండియన్ ఆర్మీ సంతాపం తెలిపింది. ఈ మేరకు ఎక్స్ ట్విట్టర్లో సానుభూతిని తెలియజేసింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, గాయపడిన సిబ్బందికి వైద్యసేవలు అందిస్తున్నామని ఆర్మీ తెలిపింది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శ్రీ చైతన్య పాఠశాలలో షీ టీమ్స్ అవగాహన సదస్సు




ముఖరంపుర: స్థానిక ముఖరంపురలోని శ్రీ చైతన్య ఐ.పీ.ఎల్ పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా భేటీ సమ్మాన్ ప్రోగ్రాంలో భాగంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని పాఠశాలల ఏ.జీ.ఎం ఎం.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టూ టౌన్ ఉమెన్ పోలీస్ స్టేషన్ సి.ఐ అండ్ షీ టీమ్ ఇన్చార్జి శ్రీలత గారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ఏదైనా సమస్యగా ఉంటే ముందుగా తల్లికి చెప్పుకోవాలని 100 కి డయల్ చేయాలని షీ టీమ్స్ ప్రాముఖ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ ప్రవీణ్, శ్రీ చైతన్య ముకరంపుర ప్రిన్సిపల్ ఎం.సునీల్ కాంత్, ఐ.పీ.ఎల్ ఇన్చార్జ్ మోహన్, ఏ.వో మనోహర్ రెడ్డి, పి.ఈ.టి రాజ్ కుమార్, అధ్యాపక బృందం మరియు అధ్యాపకేతర బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

**ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి - పోచారంలో ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి జాతర**



పటాన్ చెరు: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మికతకు నిలయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం పోచారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం, జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్, పిఏసిఎస్ చైర్మన్ విక్రపతి, మాజీ ఎంపీటీసీ విక్రపతి, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గ్రామ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

**క్రిస్మస్ కేకులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్**



పటాన్ చెరు : ఏసుక్రీస్తు బోధనలు సదా ఆచరణీయమని పటాన్ చెరుశాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో.. నియోజకవర్గ పరిధిలోని 350 చర్చిలకు సొంత నిధులతో కేకులను



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతికి, ప్రేమకు క్రిస్మస్ పండుగ ప్రతీక అని అన్నారు. దశాబ్ద కాలంగా నియోజకవర్గ పరిధిలోని ప్రతి చర్చికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత నిధులతో నూతన చర్చిల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో క్రిస్టియన్లకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆతిక్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



పటాన్ చెరు : నిరుపేదలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఎండి గౌసియా బేగం భర్తను కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంది. తనకు అండగా నిలవాలని ఎమ్మెల్యే జీఎంఆర్ ను కోరగా.. కుట్టు మిషన్ కొనుగోలు చేసి అందించారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ప్రమోద్ గౌడ్, సత్తయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ మండలం అగ్రహారం ప్రధాన రహదారిపై బైకు టైరు పేలి ఇద్దరికీ తీవ్ర గాయాలు



**వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం ప్రధాన రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బైక్ పై వెళు న్నటువంటి వ్యక్తిని విద్యార్థి లెఫ్ట్ అడిగాడు. వాహనదారుడు విద్యార్థిని ఎక్కించుకొని వెళ్తున్నటువంటి సమయంలో బైకు టైరు పేలడంతో బైకు అదుపుతప్పి బలంగా రోడ్డుపై పడటంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. క్షతగాత్రులను వెంటనే వారిని అంబులెన్స్ లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**వేములవాడ**

సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న దీక్షకు సంబంధించి, వారికి రావాల్సినటువంటి న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కమాన్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష శిబిరం వద్ద ఉద్యోగ దీక్షను చూసి అటుగా వెళుతున్న ఆయన వారితో మాట్లాడారు. గత 15 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న దీక్షను ఆయనకు వారు తెలియజేసి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, మీ సమస్య పరిష్కారానికి చేపట్టే చర్యలను పరిశీలిస్తామని ఆయన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇంజిన్ రూమ్‌లో పేలుడు ఘటన మధ్యధరా సముద్రంలో రష్యా నౌక మునక

**మాస్కో,డిసెంబర్24:** రష్యాకు చెందిన ఓ కార్గో నౌక మధ్యధరా సముద్రంలో మునిగిపోయింది. ఇంజిన్ రూమ్‌లో పేలుడు సంభవించడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. నౌకలో ఉన్న 16 మంది సిబ్బందిలో 14 మందిని రక్షించామని, ఇద్దరు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఈ ఘటన చర్చనీయాంశమైంది. ఈ కార్గోషిప్ డిసెంబర్ 11న రష్యాలోని సెయింట్ పీటర్‌బర్గ్ నుంచి బయల్దేరింది. సోమవారం చివరగా దానినుంచి సిగ్నల్ అందింది. వ్లాదివొస్తోక్ పోర్టులో అమర్చడం కోసం అందులో కొన్ని పరికరాలను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ కంటైనర్లను ఖాళీ చేసుకుని నౌకను సిరియా పంపాలని రష్యా భావించినట్లు కొన్ని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తిరుగుబాటుదారుల నియంత్రణలో ఉన్న సిరియాలో ప్రస్తుతం కల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ దేశంలో ఉన్న తమ ఆయుధ సామగ్రిని స్వదేశానికి తీసుకొచ్చుకునేందుకు మాస్కో ఈ నౌకను పంపించాలని భావించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈలోగా ప్రమాదం జరిగి నౌక మునిగిపోవడం గమనార్హం.

# అసలురైతులకే రైతుభరోసా వర్తింపు

**పంటలు వేసిన వారి ఆధారంగా చెల్లింపులు**
**మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు**

**ములుగు,డిసెంబర్24:** అసలుసిసలు రైతులకే పథకం అంటూ..రైతు భరోసా స్కీమ్‌పై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా పంట వేసే రైతులకే రైతు భరోసా పథకం వర్తింపజేస్తామని తెలిపారు. 2024, డిసెంబర్ 24న ఏటూరు నాగారం, కన్నాయిగూడెం మండలాల్లో పర్యటించిన సీతక్క.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలకుల తప్పిదాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతును రాజును చేయడమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.21వేల కోట్లు పంట రుణమాఫీ చేశామని గర్వంగా చెప్పారు. పెండింగ్ రుణమాఫీ జాబితాను పరిశీలిస్తున్నారు. పంట పెట్టుబడి సాయం కింద ఏడాదికి ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సహాయం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు స్కీమ్ స్థానంలో రైతు భరోసా అమలు చేయనున్నారు. రైతు బంధు నిధులు దుబారా అయ్యాయని గుర్తించిన రేవంత్ సర్కార్.. రైతు భరోసా స్కీమ్ విధివిధానాల రూపకల్పన కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేబినెట్ నివేదిక సమర్పించిన అనంతరం.. సంక్రాంతి నుండి ఈ స్కీమ్ అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. బీఆర్ఎస్ మాదిరిగా ప్రతి వ్యవసాయ భూమికి స్కీమ్ వర్తింపజేయకుండా సీలింగ్ పెట్టి కేవలం పంట వేసే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే మంత్రి సీతక్క పై విధంగా కామెంట్స్ చేశారు.

# అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**



**వేములవాడ** అభివృద్ధి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వంలో సమ ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. మంగళవారం వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండల పరిధిలోని 43 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి %ఽ% షాదీ ముబారక్ చెక్కులను,8 లక్ష 75 వేల విలువ గల 26 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు..వారు మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెర వేరుస్తూ ముందుకు పోతున్నామన్నారు .. ఇప్పటికే మహిళా తల్లులకు ఉచితా బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలి పారు..వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు రైతులకు ఉచిత కరెంటు ప్రారంభించారని,మహిళలను లక్షాధికారులు చేయదానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.. ప్రతీ పేద వారికి మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు సుమారు 10 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహా యనిధి చెక్కులు, ఎల్ వో సి లను మంజూరు చేయడం జరి గిందని పేర్కొన్నారు.. రాష్ట్రంలో సుమారు 800 కోట్ల పైచిలుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్దిదారులకు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.. మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల సంఖ్యను పెంచడం జరుగుతుందన్నారు .రైతులను రాజుగా చేసే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అందులో భాగంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశామన్నారు.. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట పావలా పావలా చేసారే తప్ప పూర్తిగా చేయలేదన్నారు.. ప్రజా ప్రభుత్వం లో సంవత్సరం పూర్తి కాకుండానే ఇంచుమించు 21 వేల కోట్ల మేర రైతు రుణమాఫీ చేసామన్నారు.. సాంకేతికత కారణాలవలన ఆగిపోయిన వారికి కూడ తప్పకుండా రుణమాఫీ చేస్తాం అని తెలిపారు..నియోజకవర్గంలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి



పెద్ద పీట వేస్తున్నామని,ఇప్పటికే మర్రిపల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు..2009 కంటే ముందే మన ప్రాంతంలో చందుర్తి,రుద్రంగి,ఫాజుల్ నగర్ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.. గత పాలకులు మన ప్రాంతంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పట్టించుకోలేదన్నారు..రాజన్న ఆలయం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని,కొన్ని అంశాలపై కొందరు ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. జనవరి నుండీ రేషన్ దుకాణాల ద్వారా సన్నపు బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు..త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,తహశీల్దార్ డి.సుజాత,ఎంపీడీవోలు రాజు మల్లోత్రా, శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలకుర్తి పరశు రాములు, చెరుకు శంకరయ్య, మానుకోట పర్శరాములు, డిసిసి ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్,రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, సోయినేని కర్ణాకర్, సయ్యద్ అదిల్ పాషా, నీరటి మల్లేశం, చిలక ప్రభాకర్, రోమాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు..

# సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహం ముందు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధర్నా



**వేములవాడ :**

పార్లమెంట్ సమావేశాలలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఉద్దేశిస్తూ మాట్లాడిన మాటలు ఖండిస్తూ వెంటనే అమిత్ షాను తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని, మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా మాట్లాడిన మాటల పట్ల క్షమాపణ చెప్పాలని కోరుతూ, వెంటనే అమిత్ షాను మంత్రివర్గం నుండి వెంటనే భర్తరఫ్



చేయాలని ఏఐసీసీ,పీసీసీ పిలుపు మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం%శ్%, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ తో,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అంబేద్కర్ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.. అనంతరం అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని రాష్ట్రపతి కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు.

# కుల్దీప్, అక్షర్‌ను కాదని ఆస్ట్రేలియా టూర్‌కు తనుష్.. ఆఫ్ స్పిన్నర్ ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన హిట్‌మ్యాన్..!

బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా గురువారం బాక్సింగ్ టెస్ట్ ప్రారంభం కానున్నది. ఈ మ్యాచ్‌కు ముందే సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాడు. అతని స్థానంలో ఆఫ్ స్పిన్నర్ తనుష్ కొటియన్‌ను బీసీసీఐ ఆస్ట్రేలియా పర్యటన కోసం తుదిజట్టులోకి తీసుకుంది. మ్యాచ్‌కు ముందు మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌ను కాదని తనుష్‌కు అవకాశం కల్పించడంపై కెప్టెన్ రోహిత్ శర్మ కీలక విషయాలు వెల్లడించారు. ప్రస్తుతం టీమిండియాలో ఇద్దరు స్పిన్నర్లు మాత్రమే మిగిలారు. ఈ క్రమంలో ప్రత్యామ్నాయం కోసం అన్వేషించారు. మెల్‌బోర్న్, సిడ్నీలో ఇద్దరు స్పిన్నర్లు అవసరం కావొచ్చుని.. దాంతో వెంటనే తనుష్‌కు పిలుపువచ్చింది. ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీకి సన్నద్ధ మవుతున్న నేపథ్యంలో ఆస్ట్రేలియాకు బయలుదేరి వెళ్లాడు. ఈ క్రమంలో రోహిత్ మాట్లాడుతూ.. కుల్దీప్‌కు వీసా లేనందున కొటి యన్‌ను జట్టులోకి తీసుకున్నారంటూ తనదైన శైలిలో చమత్క రించాడు.అయితే, ముంబయి ఆల్‌రౌండర్‌పై కూడా కెప్టెన్ ప్రశంసలు కురిపించాడు. బోర్డర్-గవాస్కర్ సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియా ఏ జట్టులో కొటియన్ సభ్యుడు. ఈ




పర్యటనలో 44 పరుగులు చేయడమే కాకుండా ఓ మ్యాచ్‌లు వికెట్ సైతం తీశాడు. వీలైనంత త్వరగా ఆస్ట్రేలియాకు చేరుకునే ప్లేయర్ అవసరమని, తనుష్ సిద్ధంగా ఉన్నాడని.. ఏ జట్టులో రాణిం చాడని తెలిపాడు. గత రెండు సంవత్సరాలుగా దేశవాళీ క్రికెట్‌లో కొటియన్ రాణిస్తున్నాడని.. సిడ్నీ, మెల్‌బోర్న్‌లో ఇద్దరు స్పిన్న ర్లతో ఆడాల్సి వస్తే బ్యాకప్ అవసరమని రోహిత్ తెలిపాడు. అశ్విన్ స్థానంలో కుల్దీప్, అక్షర్‌ను తీసుకోకపోవడానికి కారణాలను వివరిస్తూ.. చైనామాన్ స్పిన్నర్ ఇటీవలే శస్త్రచికిత్స చేయించుకున్నాడని.. అక్షర్ ఇటీవలే తండ్రి అయ్యాడని తెలిపారు. కుల్దీప్ వందశాతం ఫిట్‌గా లేదని కెప్టెన్ పేర్కొన్నారు. ఈ క్రమంలో తమకు తనుష్ బెస్ట్ ఆప్షన్‌గా నిలిచాడని.. దేశవాళీ టోర్నీల్లో తానేంటో నిరూపించుకున్నాడని రోహిత్ వివరించాడు.ముంబయి రంజీ ట్రోఫీని గెలువడంలో కీలకంగా నిలిచాడని.. ఆల్ రౌండర్‌గా గొప్ప పాత్రను పోషించాడని హిట్ మ్యాన్ ప్రశంసించాడు. 26 సంవత్సరాల తనుష్ 33 ఫస్ట్‌క్లాస్ మ్యాచులు ఆడాడు. 25.70 సగటుతో 101 వికెట్లు పడగొట్టాడు. 47 ఇన్నింగ్స్‌లలో రెండు సెంచరీలు, 13 అర్ధ సెంచరీలు చేయగా.. 41.21 సగటుతో 1525 పరుగులు చేశాడు. కోటియన్ 2018లో కేవలం 20 ఏళ్ల వయసులో ముంబయి తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. సౌరాష్ట్రపై తొలి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు. ముంబయి రంజీ జట్టుకు కీలకమైన ఆటగాడిగా మారాడు. ఈ ఏడాది రంజీ ట్రోఫీని ముంబయి గెలుచుకుంది. ఈ రంజీలో కోటియన్ 29 వికెట్ల కూల్చి.. ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా నిలిచాడు. 14 ఇన్నింగ్స్‌లలో 41.83 చేశాడు.

# ఎవరు ఎక్కడ బ్యాటింగ్‌కి వస్తారు..? క్లారిటీ ఇచ్చిన రోహిత్ శర్మ



ఈ నెల 26 నుంచి భారత్-ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్ వేదికగా బాక్సింగ్ డే టెస్ట్ మొదలవనున్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం రెండు జట్లు చెరో మ్యాచ్‌ను నెగ్గగా.. మరో టెస్ట్ డ్రాగా ముగిసింది. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే టెస్ట్‌కు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మంగళవారం మీడియా సమావేశం నిర్వహించాడు. నాలుగో టెస్ట్‌కు ముందు ప్రాక్టీస్ సమయంలో మోకాలికి గాయంపై వస్తున్న వార్తలను తోసిపుచ్చాడు. తాను పూర్తిగా ఫిట్‌గా ఉన్నానని చెప్పాడు. ఇక అదే సమయంలో బ్యాటింగ్ ఆర్డర్‌లో సందేహాలను సైతం నివృత్తి చేశాడు. ఆదివారం ఎంసీజీలో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో రోహిత్ ఎడమ మోకాలికి బంతికి తగలడంతో మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడా? అనే అనుమానాలు తలెత్తాయి.ఈ క్రమంలో హిట్‌మ్యాన్ స్పందిస్తూ ప్రస్తుతం మోకాలు బాగానే ఉందని చెప్పాడు. ఈ సందర్భంగా పలువురు ఆటగాళ్ల ఫామ్‌పై మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాడు. ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గురించి రోహిత్ మాట్లాడాడు. అతనితో చాలా సమయం గడిపానని.. ఎన్నో మ్యాచులు ఆడానని చెప్పాడు. ఈ క్రమంలో అతను ఎలా ఆలోచిస్తాడో తెలుసునని తెలిపాడు. అలాంటి ఆటగాడు ఉండడం జట్టుకు ఎంతో మేలు చేస్తుందన్నాడు. ఎవరు ఎక్కడ బ్యాటింగ్ చేస్తారోనని ఆందోళన చెందొద్దని అభిమానులకు సూచించాడు. తాను ఇక్కడ చర్చించే విషయం కాదని.. జట్టుకు ఏది మంచిదో అదే చేస్తానని కెప్టెన్ చెప్పాడు. విరాట్ కోహ్లీ ఫామ్‌పై సైతం స్పందించాడు. 'ఆఫ్ స్టంప్ వెలుపల బంతులను ఎదుర్కోవడంలో ఇబ్బందిపడుతున్నాడు' ప్రశ్నకు.. విరాట్ ఓ గొప్ప బ్యాట్స్‌మెన్ అని.. సమస్యను అధిగమించేందుకు ఓ మార్గాన్ని కనుగొంటాడని ఆశాభావం వ్యక్తం చేశాడు.విరాట్ తొలి టెస్టు మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో విరాట్ సెంచరీ నమోదు చేశాడు. ఇక రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 7, రెండో ఇన్నింగ్స్‌లో 11 పరుగులు మాత్రమే చేశాడు. మూడో టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 3 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. ఇక యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తొలి టెస్టు మ్యాచ్‌లో 161 పరుగులతో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడని.. తర్వాతి నుంచి పరుగులు చేయడంలో చేయడంలో ఇబ్బంది పడుతున్నాడని ప్రశ్నించగా.. రోహిత్ స్పందిస్తూ సహజసిద్ధంగా ఉండేలా ప్రోత్సహిస్తామని చెప్పాడు. జైస్వాల్ మైండ్‌సెట్‌ను మార్చడం తమకు ఇష్టం లేదని.. తన బ్యాటింగ్‌ను అందరికీ బాగా అతనే అర్థం చేసుకున్నాడని.. అతన్ని స్వేచ్ఛగా ఆడేలా ప్రోత్సహిస్తామని టీమిండియా కెప్టెన్ వివరించాడు.

# మనూను క్రికెటర్‌ను చేయాల్సింది.. ఖేల్‌రత్న నామినీ లిస్ట్‌లో చోటు దక్కకపోవడంపై షూటర్ తండ్రి ఆవేదన

దేశ క్రీడా రంగ ప్రతిష్ఠాత్మక అవార్డు ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న విజేతలను కేంద్రం త్వరలో ప్రకటించనుంది. అయితే, ఈ పురస్కారానికి సిఫారసు చేసిన జాబితా నిన్న బయటకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో ఈ ఏడాది పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో ండు పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన స్టార్ షూటర్ మనూ భాకర్ పేరు లేకపోవడం సంచలనం రేపుతోంది. ఈ అంశంలో కేంద్రంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. అయితే, పురస్కారానికి ఇంకా తుది ప్రతిపాదనల జాబితా సిద్ధం కాలేదని, అందులో మను పేరు ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాలు చెబుతున్నాయి.ఇదే సమయంలో ఆమె ఈ అవార్డు కోసం అసలు దరఖాస్తు చేసుకోలేదనే వార్తలు వస్తున్నాయి. కానీ మనూ ఈ అవార్డుకు దరఖాస్తు చేసిందని మర్చంట్ నేవీలో చీఫ్ ఇంజినీర్ అయిన షూటర్ తండ్రి రామ్ కిషన్ చెబుతుండడం



గమనార్హం. ఈ అంశంలో రామ్‌కిషన్ తీవ్ర నిరుత్సాహానికి గురైనట్లు తెలుస్తోంది. తన కుమార్తెను షూటర్‌ను కాకుండా క్రికెటర్‌ను చేసి ఉండాల్సిందని.. అప్పుడు మనూకు మరింత గుర్తింపు వచ్చేదని వ్యాఖ్యానించారు.'ఆమెను షూటర్‌ను చేసినందుకు చింతిస్తున్నాను. షూటర్‌కు బదులు మనూను క్రికెటర్‌ని చేసి ఉండాల్సింది. అప్పుడు తనకి అన్ని అవార్డులు, ప్రశంసలు దక్కేవి. మనూ ఒకే ఎడిషన్‌లో రెండు ఒలింపిక్ పతకాలు గెలుచుకుంది. ఇంత వరకూ ఎవరూ అలా చేయలేదు. తన కృషికి తగిన గుర్తింపు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఖేల్ రత్న అవార్డు కోసం మను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంది. తన పేరును ప్రభుత్వం పరిశీలిస్తుందని భావించింది. తీరా నామినీల లిస్ట్‌లో పేరు లేకపోవడంతో మనూ తీవ్ర ఆవేదనకు లోనైంది. తాను అసలు క్రీడాకారిణి కాకుండా ఉం డాల్సిందని.. ఒలింపిక్స్‌కు వెళ్లి దేశానికి పతకాలు సాధించి ఉం డాల్సింది కాదంటూ నా కూతురు తీవ్ర మనోవేదనకు గురైంది. ఒకవేళ ఆమె ఈ అవార్డుకు దరఖాస్తు చేయకపోయినా, త న ఘనతను చూసి కమిటీ ప్రతిపాదించాల్సింది' పేర్కొన్నారు.

# మోకాలి గాయంపై ఆందోళన వద్దు: రోహిత్ శర్మ



మెల్‌బోర్న్: ఆస్ట్రేలియాతో జరిగే బాక్సింగ్ డే టెస్టు గురించి టీమిండియా జోరుగా ప్రిపరేవుతున్నది. అయితే ప్రాక్టీస్ సెషన్‌లో మోకాలికి గాయమైన అంశంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అయితే బ్యాటింగ్ పొజిషన్‌పై మాత్రం రోహిత్ సస్పెన్స్ పెట్టేశాడు. ఆదివారం ప్రాక్టీస్ టైంలో.. ఎంసీజీ మైదానంలో రోహిత్ గాయ పడ్డాడు. బంతి అతని మోకాలికి బలంగా తగిలింది. అయితే ఆ గాయం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపించాయి. ఇవాళ మీడియాతో మాట్లాడుతూ.. మోకాలు బాగానే ఉన్నట్లు రోహిత్ చెప్పాడు.ఇక కేఎల్ రాహుల్ పర్ఫార్మెన్స్ వల్ల రోహిత్ తన బ్యాటింగ్ ఆర్డర్‌పై తర్జనభర్జన పడుతున్నాడు. జైస్వాల్, రాహుల్ సెట్ కావడంతో.. చివరి రెండు టెస్టుల్లో రోహిత్ లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. చివరి మూడ ఇన్నింగ్స్‌లో అతను కేవలం 10, 3, 6 రన్స్ మాత్రమే చేశాడు. జట్టు ఏది ఉత్తమమో అదే చేయనున్నట్లు రోహిత్ తెలిపాడు. తన బ్యాటింగ్ పొజిషన్‌ను త్యాగం చేస్తున్నట్లు రెండో టెస్టు సమయంలో రోహిత్ చెప్పిన విషయం తెలిసిందే. బ్యాటింగ్ పొజిషన్ గురించి ఆందోళన వద్దన్నాడు.విరాట్ కోహ్లీ ఫామ్ గురించి కూడా రోహిత్ రియాక్ట్ అయ్యాడు. పెద్ద స్కోర్లు చేయలే కపోతున్న కోహ్లీ గురించి మాట్లాడుతూ.. అతను తప్పకుండా తన ఫామ్ సాధిస్తాడన్నాడు. ఆధునిక క్రికెట్‌లో కోహ్లీ ఓ మేటి బ్యాటర్ అని, మ్రాడన్-డే క్రికెటర్లు తమ మార్గాన్ని తామే ఎంచుకుంటారని రోహిత్ బదులిచ్చాడు. పెర్త్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ సెంచరీ చేసినా.. ఆ తర్వాత రెండో టెస్టులో 7, 11 రన్స్ చేశాడు. బ్రిస్బేన్‌లో కేవలం 3 రన్స్ మాత్రమే స్కోర్ చేశాడు. జైస్వాల్ స్వేచ్ఛ ఆడే రీతిలో అతన్ని ఎంకరేజ్ చేస్తున్నట్లు చెప్పాడు.ఇక ఆస్ట్రేలియా యువ బ్యాటర్ సామ్ కొంటాస్ .. బాక్సింగ్ డే టెస్టులో అరంగేట్రం చేయనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.

## వారి వల్ల నేను బతికి ఉన్నాను : వినోద్ కాంబ్లి



భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిసింది. ఆయన గతకొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో థానే జిల్లాలోని కల్వార్‌లో ఉన్న ఓ దవాఖానలో చేరారు. ప్రస్తుతం ఐసీయూలో ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.మూత్రనాళాల ఇన్‌ఫెక్షన్‌తో అతడు దవాఖానలో చేరగా వైద్య పరీక్షల్లో అతడి మెదడులో రక్తం గడ్డకట్టినట్టు తేలింది ఈ క్రమంలో తన ఆరోగ్య పరిస్థితిపై కాంబ్లి తాజాగా స్పందించారు. వైద్యుల వల్ల తాను బతికే ఉన్నానని తెలిపారు. 'ఇక్కడి డాక్టర్ల వల్ల నేను బతికి ఉన్నాను' అంటూ హాస్పిటల్ బెడ్‌పై నుంచి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం కాంబ్లి స్టేట్‌మెంట్ వీడియో వైరల్ అవుతోంది.

## బెన్ స్టోక్స్ 3 నెలలు క్రికెట్‌కు దూరం



**లండన్:** ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయ పడ్డాడు. అతని తొడ కండరాల్లో చీలిక వచ్చింది. దీంతో అతను మూడు నెలల పాటు క్రికెట్‌కు దూరంగా ఉండనున్నాడు. తొడకండరాలకు వచ్చే నెలలో స్టోక్స్‌కు సర్జరీ చేయ నున్నారు. దీనిపై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది.

హామిల్టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మూడవ టెస్టు సమ యంలో స్టోక్స్ గాయపడ్డాడు. ఫిబ్రవరిలో పాకిస్థాన్‌లో ప్రారంభంకానున్న చాంపియన్స్ ట్రోఫీకి ప్రకటించిన జట్టులో స్టోక్స్ కు చోటు దక్కలేదు. గతంలో కూడా కండరాల సమస్యతో స్టోక్స్ బాధపడ్డాడు. శ్రీలంకతో జరిగిన హోం సిరీస్, పాకిస్తాన్‌తో జరిగిన ఫస్ట్ టెస్టుకు అతను మిస్సయ్యాడు.

## అశ్విన్ స్థానంలో తనుష్



అశ్విన్ స్థానంలో ముంబై ఆఫ్ స్పిన్నర్ తనుష్ కోటియన్ భారత జట్టులో చేరనున్నాడు. తనుష్ ప్రస్తుతం..విజయ్ హజారే ట్రోఫీకోసం అహ్మదాబాద్‌లో ఉన్నాడు. మంగళవారం అతడు ముంబై నుంచి మెల్‌బోర్న్ బయల్దేరనున్నట్టుసమాచారం. వాస్త వంగా.. కోటి యన్‌కు బదులు లెఫ్టామ్ స్పిన్నర్ అక్షర్ పటేల్‌ను ఆస్ట్రేలియా పంపాలనుకున్నారు. అయితే హజారే టోర్నీ తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆడించి అక్షర్‌ను ఆసీస్ పంపాలనుకున్నా.. కుటుంబ పనుల కారణంగా అతడు ఆ మ్యాచ్‌లకు దూరమ య్యాడు. దీంతో తనుష్‌కు చాన్స్ దక్కింది.ఎవరితను..?26 ఏళ్ల తనుష్ దేశవాళీ పోటీల్లో నికార్సయిన బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా పేరు పొందాడు. 2023-24 రంజీ సీజన్‌లో 'ప్లేయర్ ఆఫ్ ద టోర్నీ'గా నిలిచాడు. ముంబై జట్టు 42వ రంజీట్రోఫీ టైటిల్ గెలవడంలో కీలక భూమిక పోషించాడు. ఆ సీజన్‌లో 16.96 సగటుతో 29 వికెట్లు తీశాడు. 41.83 సగటుతో 502 పరుగులు చేశాడు. ఓవరాల్‌గా 33 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 101 వికెట్లు పడగొట్టాడు. రెండు శతకాలతో మొత్తం 1525 పరుగులు సాధించాడు. మెల్‌బోర్న్ గ్రౌండ్‌లో తనుషకు మంచి రికార్డే ఉంది. ఇటీవలి పర్యటనలో భారత్ 'ఏ' తరపున ఎనిమిదో నెంబర్‌లో బరిలోకి దిగి 44 పరుగులు చేశాడు

## దుబాయ్‌లో దగ్గరైన సానియా మీర్జా, మహ్మద్ షమీ.. నిజమేనా..

గత కొన్ని రోజులుగా భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ భారత మాజీ టెన్నిస్ స్టార్ సానియా మీర్జా తరచుగా వార్తల్లో నిలుస్తున్నారు. వీరిద్దరి వ్యక్తిగత లేదా వృత్తిపరమైన జీవితాలు వేరైనప్పటికీ అభిమానులు మాత్రం వీరిని వదలడం లేదు. ఈ క్రమంలోనే ప్రస్తుతం దుబాయ్‌లో మహమ్మద్ షమీ, సానియా మీర్జా కలిసి ఉన్న చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.షమీ, సానియా మీర్జా కలిసి దుబాయ్‌లో ఉన్నారని, బీచ్‌లో తిరుగుతున్నారని ఫేస్‌బుక్‌లో క్రికెట్.గురు అనే పేజీ పేర్కొంది. అదే పేజీలో వారిద్దరూ కలిసి ఉన్న చిత్రాలను కూడా షేర్ చేసింది. వీటిలో సానియా, షమీలు కలిసి ఉన్నట్లు కనిపిస్తున్నారు. ఈ చిత్రాలను చూసిన అభిమానులు పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు.అసలు విషయం ఏంటంటే..ఈ



చిత్రాల గురించి ఫ్యాక్ట్ చెక్ చేయగా ఇది నిజం కాదని తేలింది. ఈ చిత్రాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఉపయోగించి రూపొందించారని తెలిసింది. అంతేకాదు మహ్మద్ షమీ స్వయంగా నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తున్న వీడియోను ఒక రోజు క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఈ వీడియోను షేర్ చేయడం ద్వారా ప్రస్తుతం %చీజూా% (నేషనల్ క్రికెట్ అకాడమీ)లో ప్రాక్టీస్ చేస్తున్నానని షమీ పేర్కొన్నారు. బెంగళూరులో ఉంది. దీంతో షమీ భారత్‌లో ఉన్నాడు, దుబాయ్‌లో లేదని రుజువైంది.గతంలో వీరిద్దరికీపాకిస్థాన్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌తో సానియా మీర్జా ఇటీవలే విడాకులు తీసుకున్నారు. అదే సమయంలో మహ్మద్ షమీ కూడా తన భార్య హసిన్ జహాన్‌కు డివోస్ ఇచ్చారు. అప్పటి నుంచి వీరిద్దరూ పేర్లు ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నాయి. ఇద్దరికీ క్రీడా నేపథ్యం ఉన్న క్రమంలో వీరు ఒక్కటవుతారని పుకార్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే వీరికి సంబంధించి కలిసి ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అంతేకాదు ఈ చిత్రాలను చూసిన అభిమానులు నిజమా, కాదా అని తెలుసుకోకుండా నెట్టింట తెగ షేర్ చేస్తున్నారు. అయితే ఈ అంశంపై మాత్రం వీరిద్దరూ ఎప్పుడూ కూడా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

## వివాహ వేడుకలో వధూవరులు పీవీ సింధు, వెంకట దత్తసాయి



రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఆదివారం రాత్రి జరిగిన వివాహ వేడుకలో వధూవరులు పీవీ సింధు, వెంకట దత్తసాయి...వివాహ వేడుకలో వధూవరులు పీవీ సింధు, వెంకట దత్తసాయి రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఆదివారం రాత్రి జరిగిన వివాహ వేడుకలో వధూవరులు పీవీ సింధు, వెంకట దత్తసాయి

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ముగిసిన విచారణ.. ఇంటికి బయలుదేరిన అల్లు అర్జున్




పుష్ప-2 రిలీజ్ సందర్భంగా ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి అల్లు అర్జున్ నేడు విచారణకు హాజరైన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం 11 గంటలకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో విచారణకు అల్లు అర్జున్ హాజరుకాగా.. దాదాపు రెండున్నర గంటల పాటు అతడిని పోలీసులు విచారించారు. విచారణ అనంతరం అల్లు అర్జున్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి బయలుదేరాడు. తన తండ్రి నిర్మాత అల్లు అరవింద్, బన్నీ కలిసి పీఎస్ నుంచి బయటకు వచ్చిన అనంతరం ఒకే కారులో ఇంటికి బయలుదేరారు.సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటన.. అనంతరం జరిగిన పరిణామాలపై పోలీసులు బన్నీని ప్రశ్నించారు. అడ్వొకేట్ అశోక్ రెడ్డి, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ సమక్షంలో సెంట్రల్ జోన్ డీసీపీ అల్లు అర్జున్‌ను విచారించారు. విచారణ సందర్భంగా పుష్పరాజ్‌పై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలిసింది. తొక్కిసలాటలో రేవతి చనిపోయిన విషయం థియేటర్‌లో ఉన్నప్పుడు మీకు తెలియదా..? మీడియా ముందు ఎవరూ చెప్పలేదని ఎందుకు చెప్పారు..? రోడ్ షోకు అనుమతి తీసుకున్నారా..? లేదా..? అనుమతి లేకుండా రోడ్ షో ఎలా నిర్వహించారు..? రోడ్ షోకు పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారు..? వంటి ప్రశ్నలు అడిగినట్లు సమాచారం.విచారణలో అల్లు అర్జున్ వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డు చేశారు. మొత్తం విచారణను వీడియో రికార్డింగ్ చేశారు. విచారణ సందర్భంగా పుష్పరాజ్ నుంచి కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలిసింది. దాదాపు 20కిపైగా ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. కొన్ని ప్రశ్నలకు బన్ని సమాధానాలు ఇవ్వకుండా మౌనంగా ఉండిపోయినట్లు సమాచారం.

# సంధ్య థియేటర్ ఘటనలో ప్రధాన నిందితుడు అరెస్ట్.!



పుష్ప-2 రిలీజ్ సందర్భంగా ఆర్‌టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు సోమవారం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో మంగళవారం ఉదయం 11 గంటలకు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ లో విచారణకు అల్లు అర్జున్ హాజరయ్యారు. దాదాపు రెండున్నర గంటలు సాగిన ఈ విచారణ ముగిసినట్లు తెలుస్తుంది. అలాగే విచారణ అనంతరం సంధ్య థియేటర్ ఘటనపై సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తుంది.ఇదిలావుంటే ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఆంటోనీని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తొక్కిసలాటకు ప్రధాన కారకుడైన ఆంటోనీ బౌన్సర్లకి ఆర్గనైజర్‌గా పనిచేస్తాడని సమాచారం

# ఓటీటీలోకి 'ఆర్‌ఆర్‌ఆర్' డాక్యుమెంటరీ.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!



దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్, హాలీవుడ్ బ్యూటీ ఒలివియా కథానాయికలుగా నటించారు. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది.
అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. 'ఆర్‌ఆర్‌ఆర్- బిహైండ్ అండ్ బియాండ్' అంటూ వచ్చిన ఈ డాక్యు ఇటీవలే ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో విడుదలై మంచి కలెక్షన్లు రాబట్టింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ నెల 27 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్ విడుదల చేసింది. ఈ డాక్యుమెంటరీ రన్ టైం 1 గంట 38 నిమిషాలు ఉంది.

# మరోసారి కెమెరాకు చిక్కిన విజయ్ దేవరకొండ, రష్మిక..



టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారంటూ గత కొంతకాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. 'గీత గోవిందం' 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట పర్సనల్ లైఫ్‌లో చాలా సన్నిహితంగా ఉంటారు. ఇరు కుటుంబాల మధ్య కూడా చక్కటి స్నేహసంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరి లవ్ ఎఫైర్‌పై అనేక కథనాలొచ్చాయి. అయితే తాము కేవలం స్నేహితులం మాత్రమేనని, తమ మధ్య ఎలాంటి ప్రేమబంధం లేదని ఈ తారలిద్దరూ అనేక సందర్భాల్లో వివరణ ఇచ్చారు. అయితే తాజాగా వీరిద్దరూ కలిసి వెళుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.తాజాగా ఈ జంట ముంబయి విమానాశ్రయంలో తళుక్కున మెరిసింది. సోమవారం రాత్రి ఇద్దరూ కలిసి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించగా.. కెమెరాలు క్లిక్ మనిపించాయి. మొదట రష్మిక ఎయిర్‌పోర్ట్‌కి వచ్చి మీడియాకి ఫోజులిచ్చింది. అనంతరం కాసేపటికే మరో కారులో నుంచి విజయ్ దేవరకొండ దిగాడు. వీరిద్దరూ క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం విదేశాలకు వెళుతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. విజయ్ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో ఒక సినిమా చేస్తున్నాడు. పుష్ప 2 ది రూల్ హిట్ అందుకున్న రష్మిక ప్రస్తుతం విక్కీ కౌశల్‌తో చావా అనే సినిమాలో నటిస్తుంది.

# అల్లు అర్జున్‌పై ప్రశ్నల వర్షం.. మరికాసేపట్లో సీన్‌రీకన్‌స్ట్రక్షన్ కోసం సంధ్య థియేటర్‌కు బన్ని..!

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ ఇవాళ చిక్కడపల్లి పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు పీఎస్‌కు చేరుకున్న బన్నిని తొక్కిసలాట ఘటన.. అనంతరం జరిగిన పరిణామాలపై పోలీసులు విచారిస్తున్నారు. గంటన్నర్నకుపైగా విచారణ కొనసాగుతోంది.అడ్వొకేట్ అశోక్ రెడ్డి, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ సమక్షంలో సెంట్రల్ జోన్ డీసీపీ అల్లు అర్జున్‌ను విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా పుష్పరాజ్‌పై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తొక్కిసలాటలో రేవతి చనిపోయిన విషయం థియేటర్‌లో ఉన్నప్పుడు మీకు తెలియదా..? మీడియా ముందు ఎవరూ చెప్పలేదని ఎందుకు చెప్పారు..? రోడ్ షోకు అనుమతి తీసుకున్నారా..? లేదా..? అనుమతి లేకుండా రోడ్ షో ఎలా నిర్వహించారు..? రోడ్ షోకు పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారు..? వంటి ప్రశ్నలు అడుగుతున్నట్లు తెలుస్తోంది.విచారణలో అల్లు అర్జున్ వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డు చేస్తున్నారు. మొత్తం



విచారణను వీడియో రికార్డింగ్ చేయనున్నారు. అయితే, పోలీసుల ప్రశ్నలకు బన్ని చెప్పే సమాధానాలు కీలకంగా మారనున్నాయి. మరోవైపు విచారణ అనంతరం అల్లు అర్జున్‌ను సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలిసింది. అక్కడ సీన్‌రీకన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు థియేటర్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు చేశారు.

# చిత్ర పరిశ్రమ మనుగడకు చంద్రబాబు కూడా ఆ నిర్ణయం తీసుకోవాలి

## : ఏపీ ప్రొడ్యూసర్ అధ్యక్షుడు



**అమరావతి :** తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఏపీలోనూ అమలు చేయాలని ఏపీ తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రకటనను విడుదల చేశారు.పుష్ప -2 సినిమావిడుదల సందర్భంగా సంధ్యా థియేటర్‌లో జరిగిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోల రద్దు, టికెట్ల ధరల పెంపు ఉండబోదని నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని తెలంగాణ ఫిల్మ్ ఎగ్జిబిటర్స్ స్వాగతించినట్లుగానే ఏపీ కూడా స్వాగతిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం సగటు ప్రేక్షకులు, పరిశ్రమను నమ్ముకున్న ఎందరో సంతోషాన్ని వ్యక్తపరిచారని తెలిపారు. టికెట్ల ధరలను పెంచడం వల్ల థియేటర్లకు వచ్చే ప్రేక్షకులు రావడం తగ్గారని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఇలాంటి నిర్ణయం తీసుకని చలనచిత్ర పరిశ్రమ ఉనికిని కాపాడాలని కోఆరు. సినిమా అనే వినోదాన్ని సగటు ధరలను చెల్లించి చూసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి సినిమాకు ధరలు పెంచే విధానానికి స్వస్తి పలకాలని ఆయన కోరారు. ఏపీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధ చెందేలా మార్గదర్శకాలు నిర్దేశించటానికి నిపుణుల కమిటీని నియమించి కోరారు.

# సినిమాలు మానేస్తానంటున్న సుకుమార్..




పుష్ప 2 సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను షేక్ చేశాడు దర్శకుడు సుకుమార్. దంగల్, బాహుబలి చిత్రాల తర్వాత అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ చిత్రంగా ఈ సినిమా నిలవడంతో పాటు హయ్యెస్ట్ గ్రాసర్‌గా నిలిచేందుకు పుష్ప 2 పరుగులు పెడుతుంది. అయితే ఈ సినిమా ఇంతటి విజయం సాధించిన సందర్భంలో సుకుమార్ తాను సినిమాలు వదిలేస్తా అని చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహించారు మేకర్స్. ఈ వేడుకకు రామ్ చరణ్‌తో పాటు శంకర్, దిల్ రాజు, సుకుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అయితే ఈ వేడుకలో భాగంగా.. యాంకర్ సుమ అడిగిన ప్రశ్నకు షాక్ అయ్యే ఆన్సర్ ఇచ్చాడు సుక్కు. సుకుమార్ గారూ మీరు ఈరోజుతో ఏదైనా ఒకటి వదిలేయాలనుకుంటే ఏం వదిలేస్తారు అంటూ యాంకర్ సుమ అడిగింది. దీనికి ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా సినిమాలు అంటూ సమాధానమిస్తాడు. దీంతో సుమతో పాటు అందరూ ఒక్కసారిగా షాక్ అవుతారు. అయితే సుకుమార్ ఇలా చెప్పిన్న అంటూ అన్నారు.

# 'అన్‌స్టాపబుల్' షోలో బాలయ్యతో సందడి చేసిన వెంకటేశ్.. ప్రోమో రిలీజ్




నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే' ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి తదితరులు వచ్చి సందడి చేశారు. ఇప్పుడు తాజాగా ఈ షోకి వెంకీ మామ రాబోతున్నాడు.ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం' ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా.. వెంకటేశ్ 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే'షోకి వచ్చి సందడి చేశాడు. వెంకటేశ్‌తో పాటు అన్న సురేష్ బాబు, దర్శకుడు అనిల్ రావిపూడి కూడా వచ్చి అల్లరి చేశారు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.

# ప్రతీ పకోడిగాడు సమాజ సేవకుడే.. స్టన్నింగ్‌గా కిచ్చా సుదీప్ మాక్స్ ట్రైలర్




కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్ విక్రాంత్ రోన తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం మాక్స్ విజయ్ కార్తికేయన్ డైరెక్ట్ (డెబ్యూ) చేస్తున్న మాక్స్ మూవీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం డిసెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.మా పొలిటికల్ కెరీర్‌కు ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్.. అంటూ సాగే డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. సార్ మా అమ్మాయి కనబడటం లేదండి.. ఒక్కతే కూతురు సార్ అని ఓ తల్లి వేడుకుంటోంది. ఈ ఒక్క రోజు రాత్రే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపడుతాం. సేవ పేరుతో రాజకీయాల్లోకి వచ్చే ప్రతీ పకోడిగాడు సమాజసేవకుడే..
మొత్తం క్లీన్ చేద్దాం.. అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి.ఇప్పటికే లాంచ్ చేసిన మాక్స్ గ్లింప్స్‌లో.. రాబోయే వాళ్ళు అగ్ని పర్వతం నుంచి తప్పించుకోవచ్చు. భూకంపం నుంచి తప్పించుకోవచ్చు.. తుఫాన్ నుంచి తప్పించుకోవచ్చు. సునామీ నుంచి కూడా తప్పించుకోవచ్చు కానీ వీడితో పెట్టుకుంటే సావు లేని వరంతో పుట్టినోడు కూడా చచ్చిపోతాడు.. అంటూ కిచ్చాసుదీప్ క్యారెక్టర్‌ను ఎలివేట్ చేసే సన్నివేశాలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861